


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## గ్రేటర్ హైదరాబాద్

ఆదివారం 14 సెప్టెంబర్ 2025 పేజీలు 11


## సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు

# శంకుస్థాపన

- నీటి కష్టాలు తీరడానికి 7 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నాం - పొన్నం ప్రభాకర్
- రాష్ట్ర అభివృద్ధికి ప్రజల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుంది - కిషన్ రెడ్డి



ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. డివిజన్ పరిధిలో 12 చోట్ల చేపట్టనున్న రోడ్ల అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ శనివారం శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఎంతో కాలంగా వాహనదారులు ఎదురుచూస్తున్న ఎర్రగడ్డ నుండి హైటెక్ సిటి కనెక్టివిటీ రోడ్డుకు నేడు ముందడుగు పడింది. ఇందులో భాగంగా 2.94 కోట్ల నిధులతో పటేల్ కంపనీ నుండి మోతీనగర్ వెళ్లే రోడ్డు విస్తరణ అలాగే సీసీ రోడ్డు అభివృద్ధి పనులను నేడు ప్రారంభించుకున్నామని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ పేరు క్లాస్‌గా ఉన్నా నియోజకవర్గంలో నివసిస్తుంది ఎక్కువ శాతం పేదమధ్య తరగతి ప్రజలు వారికి ఎలాంటి లోటు లేకండా మౌలిక వసతులు కల్పించడానకి అలాగే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతు విస్తరిస్తున్న హైదరాబాద్ నగరం అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరముందని పార్టీల నేతలకు సూచించారు. రీజనల్ రింగ్ రోడ్డు, రీజినల్ రైల్వే లైన్ ఏర్పాటుకు విజ్ఞప్తి చేసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం ముందుకు రావడంతో పాటు బల్కంపేట ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధికి టూరిజం శాఖ

మిగతా 2లో

## రేణు అగర్వాల్ ...

# హత్య కేసును ఛేదించిన పోలీసులు

- ఝార్ఖండ్‌లో నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు...
- వివరాలు వెల్లడించిన సీపీ అవినాష్ మొహంతి







గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో స్టీల్ వ్యాపారి రాకేశ్ అగర్వాల్ భార్య రేణు అగర్వాల్ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఓ స్పెషల్ టీమ్ జార?ండ్‌కు వెళ్లి నిందితులను అదుపులోకి తీసుకుంది. దీనికి సంబంధించిన వివరాలను శనివారం సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మొహంతి విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కూకట్‌పల్లిలోని స్వాన్ లేక్ గేటెడ్ కమ్యూనిటీలో నివసించే రాకేశ్ అగర్వాల్, రేణు దంపతులు ఫతేనగర్‌లో స్టీల్ వ్యాపారం నిర్వహిస్తున్నారు.

మిగతా 2లో

## మల్కాజిగిరిని మోడల్...

# నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

### మౌలాలి డివిజన్‌లో వివిధ అభివృద్ధి పనులు ప్రారంభం : ఎమ్మెల్యే



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి నియోజక వర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా అభి వృద్ధి పనులు చేపడుతున్నానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్టీసీ హకాలనీ, షఫీనగర్‌లో రూ. 28 లక్షల వ్యయంతో స్ట్రామ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ పనులకు, అదే విధంగా విధంగా సాధుల్లా నగర్‌లో రూ. 27 లక్షల వ్యయంతో నిర్మించ బోయే సీసీ రోడ్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నిత్యజీవితంలో అవసరమైన మౌలిక సదు పాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మల్కాజిగిరి నియోజక వర్గంలోని అన్ని డివిజన్ లలో మౌలిక వసతుల కల్పనకు తన శాయశక్తులా కృషి చేస్తున్నట్లు చెప్పారు.

మిగతా 2లో

# చెరువుల సంరక్షణ అందరి బాధ్యత

### ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ




మియాపూర్,మేజర్ న్యూస్ : చెరువు అభివృద్ధికి కృషి చేస్తూ సుందరీకరణ, సంరక్షణ, అభివృద్ధి పనులను చేపడుతున్నామని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్త మహబూబ్ పెట్ లోని పెద్దకుడి చెరువు సుందరీకరణ , సంరక్షణ,అభివృద్ధి పనులకు రూ.1 కోటి 93 లక్షలతో చేపడుతున్న పనులకు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి ఎమ్మెల్యే గాంధీ శంకుస్థాపన చేశారు.

మిగతా 2లో

# ఆదర్శ రైతు పొన్నం సత్తయ్య గౌడ్



రవీంద్ర భారతి, మేజర్ న్యూస్ 13: ఆదర్శ రైతు పొన్నం సత్తయ్య గౌడ్ అని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పొన్నం సత్తయ్య గౌడ్ 15వ వర్ధంతి సందర్భంగా పొన్నం సత్తయ్య జీవన సాఫల్య పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం బీసీ సంక్షేమ శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన రవీంద్రభారతిలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ రావు , పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పొన్నం సత్తయ్య గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. అవార్డులు అందుకున్న వారికి శుభాకాంక్షలు తెలిపారు. పొన్నం సత్తయ్య పేరిట చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేసి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న వారి కుమారులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. పొన్నం సత్తయ్య గౌడ్ చదువు విలువ తెలుసని ఆయనకు చదువు రాకున్నా కుమారులకు ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించారని చెప్పారు. పొన్నం సత్తయ్య ఎంతో కాయ కష్టం చేసి భూమిని నమ్ముకొని వ్యవసాయం చేసి పిల్లలను ప్రయోజకులను చేశారని కొనియాడారు. బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పొన్నం ప్రభాకర్ బీసీల కోసం 42 శాతం బిల్లును ప్రవేశపెట్టడం ఆయన చేసుకున్న అదృష్టమన్నారు. త్వరలోనే బీసీ బిల్లు ఆమోదం తెలపాలని ఆకాంక్షించారు. అనంతరం ప్రముఖ తెలుగు రచయిత అంపశయ్య నవీన్, అంతడుపుల రమాదేవి పొన్నం సత్తయ్య గౌడ్ జీవన సాఫల్య పురస్కారం ప్రదానం చేశారు. కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యుడు శంకర్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, రుద్ర రాజు సీనియర్ జర్నలిస్ట్ పొన్నం రవిచంద్ర, పాత్రికేయులు, మాజీ కేంద్ర సమాచారశాఖ కమిషనర్ మాడభూషి శ్రీధర్, ప్రముఖ సీనియర్ జర్నలిస్టు ఆర్. దిలీప్ రెడ్డి, ప్రముఖ రచయిత్రి ఐనంపూడి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఆర్.టి.ఈ.టిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం

దుండిగల్ మేజర్ న్యూస్ : మైసమ్మగూడలోని మల్లారెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజిరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలకు చెందిన ఉపాధ్యాయులకు శనివారం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను "దెవలెట్ టెక్నోజీస్ సంస్థ ప్రధానం చేయడం జరిగింది. ఈ దెవలెట్ సంస్థ జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సంధర్భంగా వివిధ రంగాలలో ప్రతిభ కనబర్చినటువంటి డా. పి. శ్రీనివాస్, డా. కె. హనుమాజీ, డా. ఎండీ. రెహ్మాన్ పాషా ఉపాధ్యాయులను ఎంపిక చేసి దెవలెట్ టెక్నోజీస్ సంస్థ వీరిని సత్కరించటం ఒంగింది. ఈ సంధర్భంగా దెవలెట్ టెక్నోజీస్ సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ ఒకే కాలేజీ 1కి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు ఎంపిక కావడం హర్షించదగ్గిన విషయమని కొనియాడారు. అదే విధంగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు స్వీకరించిన వారిని పలువురు అభినందించడం జరిగింది.



## పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదు : సిందం శ్రీకాంత్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : బి.ఆర్.ఎస్ పార్టీ టికెట్ మీద గెలిచిన కొందరు ఎమ్మెల్యేలు పార్టీ ఓడిపోగానే తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కొరకు పార్టీకి వెన్నుపోటు పొడిచి అధికార కాంగ్రెస్ పార్టీలో చేరారని, అలాంటి పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు పదవిలో కొనసాగే నైతిక హక్కు లేదని బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, న్యాయవాది సిందం శ్రీకాంత్ అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఫిర్యాదుతో అనర్హత వెయిట్ పడుతుందని భయంతో శాసనసభ స్పీకర్స్ కి తప్పుడు ప్రమాణ పత్రాలు సమర్పించి, మేము బి.ఆర్.ఎస్ పార్టీ లోనే ఉన్నామని పార్టీ మారలేదని బుకాయించడం సిగ్గుచేటని అన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ మీద నమ్మకముతో వాళ్లకు ఓటు వేసిన గెలిపించిన ప్రజలను మోసం చేయడమే కాక, ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేసినట్టు అని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. పార్టీ ఫిరాయించిన వారికి ఎమ్మెల్యేలుగా కొనసాగే నైతిక హక్కు లేదని,10 మంది ఎమ్మెల్యేలు అందరూ ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు నిజంగానే బిఆర్ఎస్ పార్టీలో ఉంటే, పార్టీ రజతోత్సవ సభకు ఎందుకు హాజరు కాలేదని, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు జెండా ఎందుకు ఎగరవేలేదని ప్రశ్నించారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటుచేసిన పార్టీ మీటింగ్ లకు కి ఎందుకు రావట్లేదన్నారు. అంతేకాకుండా కాంగ్రెస్ ఫ్లెక్సీలలో వారి ఫోటోలు ఎందుకు వేయించుకుంటున్నారని ఆయన నిలదీశారు. ఇప్పటికైనా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు ఏమాత్రం ప్రజల మీద ప్రజాస్వామ్యం మీద గౌరవం ఉన్న, వారు వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

# చెరువుల సంరక్షణ అందరి బాధ్యత

మొదటి పేజీ తరువాయి :
అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెద్దకుడి చెరువులో కలుషిత నీరు కలువకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. చెరువు అలుగు వరకు డ్రైనేజీ వ్యవస్థ మళ్లింపు కాల్వ నిర్మాణం పనులలో వేగం పెంచాలని అన్నారు. పనులు నాణ్యత ప్రమాణాలతో ఎక్కడా రాజీపడకుండా చేయాలన్నారు. చుట్టు పక్కల కాలనీల నుంచి వచ్చే మురుగు నీరు చెరువులో కలవకుండా ప్రత్యేక చర్యలు తాసుకోవాలని, ప్రజలకు, చెరువు చుట్టు పక్కల నివసిస్తున్న కాలనీ వాసులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రేణు అగర్వాల్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

మొదటి పేజీ తరువాయి :వారి ఇంట్లో వంట చేసేందుకు కొద్ది రోజుల క్రితమే హర్షకుమార్ అనే యువకుడు పనిలో చేరాడు. రేణు బంధువుల ఇంట్లో గత తొమ్మిదేళ్లుగా పనిచేస్తున్న రోషన్ అనే మరో వ్యక్తి.. తన గ్రామస్థుడైన హర్షకుమార్ ఇక్కడ పనికి కుదిర్చాడు.బుధవారం ఉదయం రాకేష్, ఆయన కుమారుడు శుభం షాపునకు వెళ్లిన తర్వాత ఇంట్లో రేణు ఒంటరిగా ఉన్నారు. ఇదే అదనుగా భావించిన హర్షకుమార్, రోషన్ కలిసి ఆమెపై దాడికి పాల్పడ్డారు. డబ్బు, బంగారం ఎక్కడుందో చెప్పాలంటూ ఆమెను తాళ్లతో కట్టేసి చిత్రహింసలకు గురి చేశారు . అనంతరం కూరగాయలు కోసే కత్తితో గొంతు కోసి, ప్రెషర్ కుక్కర్‌తో తలపై బలంగా మోది కిరాతకంగా హత్య చేశారు.అనంతరం ఇంట్లో లాకర్ అది తెరుచుకోకపోవడంతో అక్కడి నుంచి కిందకు వచ్చి ద్విచక్ర వాహనం ఎక్కి పారిపోయారు. హత్య తర్వాత స్నానం చేసి, రక్తపు మరకలు ఉన్న దుస్తులు అక్కడే వదిలేసి వేరే బట్టలు వేసుకున్నారు. ఇంటికి తాళం వేసి, అగర్వాల్ కుటుంబానికి చెందిన స్కూటీపై పరారయ్యారు. సీసీటీవీ ఫుటేజీలో వారు సూట్‌కేసుతో వెళ్తున్న దృశ్యాలు రికార్డయ్యాయి.సాయంత్రం భర్త, కుమారుడు ఇంటికి వచ్చి చూడగా రేణు రక్తపు మడుగులో పడి ఉండటంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు, ఐదు ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టారు. టీవీలో వస్తున్న వార్తలు చూసి క్యాబ్ డ్రైవర్ సమాచారం ఇచ్చారని చెప్పారు. నిందితులిద్దరూ హత్య అనంతరం హఫీజ్‌పేట్ రైల్వే స్టేషన్ చేరుకున్నారని సీపీ అవినాశ్ వివరించారు. నిందితులు హఫీజ్‌పేట్ నుంచి సికింద్రాబాద్‌కు %వీమీ% టికెట్లు తీసుకున్నార్నారని తెలిపారు. కానీ స్టేషన్‌లో పోలీసులను చూసి హఫీజ్‌పేట్ నుంచి డైరెక్ట్‌గా రాంచీకి క్యాబ్ బుక్ చేసుకున్నారని పేర్కొన్నారు. టీవీలో వస్తున్న వార్తలు చూసి క్యాబ్ డ్రైవర్ సమాచారం ఇచ్చారని చెప్పారు. సమాచారం మేరకు రాంచీ వెళ్లి నిందితులను అరెస్ట్ చేసినట్లు వివరించారు. రాత్రి ఒంటి గంటకు హఫీజ్‌పేట్ నుంచి క్యాబ్‌లో బయలుదేరి ఉదయం తొమ్మిది గంటలకు రాంచీలో దిగినట్లు సీపీ స్పష్టం చేశారు. నిందితుల విచారణ అనంతరం మరింత సమాచారం బయటకు వచ్చే అవకాశం ఉన్నట్లు భావిస్తున్నట్లు సీపీ వెల్లడించారు.

## నాగోల్ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోల్ డివిజన్ పరిధిలోని ఆప్కో కాలనీవాసుల వినతి మేరకు శనివారం స్థానిక ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కాలనీలో పర్యటించారు. గతంలో ఈ కాలనీ శ్రీవిజయ దుర్గ ఎంక్లేవ్ గేటెడ్ కమ్యూనిటీగా ఏర్పడిందని, అయితే కాలనీవాసులు తమ ఇండ్లలోకి పాములు, ఇతర క్రిమికీటకాలు వస్తున్నాయని ఆప్కో కాలనీ దగ్గర గోడ కట్టారు. దీంతో ఆ గోడ వల్ల చుట్టుపక్కల కాలనీవాసులు సరైన రహదారి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు తెలిపారు. ఈ గోడ కులగొట్టి దాదాపు చుట్టుపక్కల 10 కాలనీవాసులకు ఉపశమనం కలిగించాలని కోరారు. రోడ్డు గుండా ట్రంక్ లైన్ కూడా మంజూరు అయ్యిందని గుర్తుకు చేశారు. అన ంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రంక్ లైన్ మీద ఉన్న ఇంద్రప్రస్త కాలనీ నుంచి వస్తుందని, త్వరలోనే ఇక్కడ కూడా ట్రంక్ లైన్ పనులు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ ట్రంక్ లైన్ మూసి వరకు వెళ్తుందని, దారికి అడ్డుగా ఉన్న గోడ కూడా తీసివేస్తామని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ భారస పార్టీ నాయకులు అనంతుల రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, కటేపాక రవి, ఆప్కో కాలనీ అధ్యక్షులు అరవింద్ రెడ్డి, అంకారాజు, వెంకట్, చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మొదటి పేజీ తరువాయి :ద్వార 4 కోట్లు కేటాయించడం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వముకు ఉన్న కమిట్‌మెంటును తెలియజేస్తుం దని తెలిపారు. నగర ప్రజల మౌలిక వసతుల సమస్యల పరిష్కారం మేరకు జీహెచ్ఎంసీ, జలమండలి శాఖలకు అవసరమైన నిధులను సమకూర్చాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నిజాం కాలంలో వేసిన పైప్‌లైన్ కారణంగా నీటి కోసం రాష్ట్ర ప్రజలు ఎంతో కాలంగ ఇబ్బందులు పడుతున్నారు వారి సమస్యకు సాధ్యమైనంత త్వరలో పరిష్కారం చూపాలన్న తలంపుతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 7 వెయిల కోట్ల నిధులతో పైప్‌లైన్ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది అలాగే గత బీఆర్ఎస్ పాలనలో నిర్లక్ష్యానికి గురైన పేదమధ్య తరగతి ప్రజల సంక్షేమానికి పెద్ద పీట వేస్తు వారు ఎక్కడ ఉంటే అక్కడ రేషన్ కార్డు సౌకర్యం కల్పించడంతో పాటు చరిత్రలో ఎప్పుడు ఎక్కడా వినలేని సన్న బియ్యం పంపిణీ, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందజేయడం అలాగే రాష్ట్ర ప్రజలకు మౌలిక వసతులపై ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతున్నామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగ జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు కోట్ల రూపాలయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి అవసరమైన స్థలాల కోసం కృషి చేస్తున్నాము. చిన్న స్థలాలు ఉన్న చోట ఇండ్ల నిర్మాణానికి అవసరమైన సహకారం హౌజింగ్ సొసైటి శాఖ ద్వార అందే విధంగా కృషి చేయాలని పొన్నం ప్రభాకర్ కిషన్ రెడ్డిని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మీ, పార్లమెంట్ సభ్యులు అనిల్ కుమార్ యదవ్, మాజి ఎంపి అంజన్ కుమార్ యాదవ్, కార్పొరేషన్ ఛైర్మన్లు గుత్తా అమిత్ రెడ్డి, రాంరెడ్డి, ఎంఎల్‌సి మిర్జా రహ్మద్ బేగ్ ఖాద్రి, జూబ్లీహిల్స్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్ధులు నవీన్ యాదవ్, మహమ్మద్ అజారుద్దీన్, దీపక్ రెడ్డి, కార్పొరేటర్ సీఎన్.రెడ్డి, బీజేపి, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మల్కాజిగిరిని మోడల్... నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా



మొదటి పేజీ తరువాయి :త్వరలో మౌలాలి డివి జన్ లో మరిన్ని అభివృద్ధి పనులు ప్రారంభ మవుతాయని ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం లో ఏఈ మధురిమ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అమీనుద్దీన్, ఉస్మాన్, ఎస్ కె బాబా, మేకల రాముయాదవ్, ఉష్మశ్రీ, ఆదినారాయణ, వంశీ ముదిరాజ్, గౌలీకర్ దినేష్, సంతోష్ గుప్తా, మారుతీ ప్రసాద్, హేమంత్ పటేల్, నవాబ్, గణేష్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి యూత్ ఫెడరేషన్ రాష్ట్రకమిటీ ఎన్నిక!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : బేడి బుడగ జంగం కులస్తులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని సంఘం నేతలు కోరారు. ఎస్వీకేలో జరిగిన సమావేశంలో యువజన సంఘాన్ని ఎన్నుకున్నారు. సంస్థ వ్యవస్థాపకులు గగనం మంతప్ప, రాష్ట్ర అధ్యక్షులు గగనం శేఖర్‌లు ఈ సమావేశాన్ని సమన్వయం చేసారు. బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి యూత్ ఫెడరేషన్ రాష్ట్రకమిటీని ప్రకటించారు. బేడబుడగ జంగం జేఏసీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.. వారణాసి శివవర్మ(యాత్ అధ్యక్షులు), గగనం గణేష్ (ఉపాధ్యక్షులు), మోతే యాదయ్య( ప్రధానకార్యదర్శి) ,రాచూరి శ్రీనివాసులుచే బేడ బుడగ జంగం హక్కుల పోరాట సమితి యూత్ ఫెడరేషన్ రాష్ట్రకమిటీని ప్రకటించారు. రాష్ట్రకమిటీ సభ్యులుగా 30మందిని ప్రకటించారు. గగనం గగనం వెంకటస్వామి, విభూతి వెంకటేశ్, సిరువాటి శ్రీనివాసులు, చల్ల బాలరాజు, మిర్యాల తిరుపతి, గగనం శివుడు, మహేష్, రంగన్న, వారణాసి చందు, యాకయ్య , రాజు తదితరులు పాల్గొన్నారు.

## ట్రిటాన్ వాల్వ్స్ 50 ఏళ్ల విజయోత్సవాలు ఘనంగా




భాగస్వామిగా నిలిచిన ట్రిటాన్ వాల్వ్స్ లిమిటెడ్ తన 50 ఏళ్ల విజయోత్సవాలను ఘనంగా జరుపుకుంది. ఈ సందర్భంగా అనురాధ గోకర్ణ్ మాట్లాడుతూ "ట్రిటాన్ 50 ఏళ్ల ప్రయాణం కేవలం కార్పొరేట్ మైలురాయి మాత్రమే కాదు, కలలు నిజమైన గాథ" అని అన్నారు. అదిత్య గోకర్ణ్ మాట్లాడుతూ "ఈ విజయోత్సవం మా తల్లిదండ్రుల దూరదృష్టి, సంకల్పశక్తికి అంకితం" అని పేర్కొన్నారు 1975లో స్థాపించబడిన ట్రిటాన్ వాల్వ్స్ ప్రస్తుతం భారత మార్కెట్లో 70 శాతం వాటా కలిగి, రూ.488.37 కోట్ల టర్నోవర్‌తో పాటు 12 దేశాలకు సేవలు అందిస్తోంది. ఆటోమొబైల్, ఏరోస్పేస్, హెచ్ వి ఏ సి , ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగాల్లో కంపెనీ కీలక పాత్ర పోషిస్తోంది. ఈ వేడుకకు మైసూరు మహారాజు యదువీర్ కృష్ణదత్త చామరాజ వాడేయార్, ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నందన్ నీలకణి, ఆథర్ ఎనర్జీ సహ వ్యవస్థాపకుడు స్వప్నిల్ జైన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహారాజు యదువీర్ ఈ సందర్భంగా రచయిత్రి రూపా పై తో కలిసి "కోర్ స్ట్రెంత్" పుస్తకాన్ని ఆవిష్కరించి, అందులోని భాగాలను వాచించారు. "ట్రిటాన్ మైసూరు సృజనాత్మక వారసత్వానికి, భారత స్వావలంబన స్ఫూర్తికి ప్రతీక" అని ఆయన ప్రసంగంలో అన్నారు. అలాగే "హానరింగ్ ది పాస్ట్, ఇన్‌స్పైరింగ్ ది ఫ్యూచర్" పేరిట ప్రత్యేక ఫైర్‌సైడ్ చాట్ నిర్వహించారు. ఇందులో నందన్ నీలకణి, స్వప్నిల్ జైన్, అదిత్య ఎం. గోకర్ణ్ పాల్గొని వ్యాపార భవిష్యత్తు, పరిశోధన ప్రాముఖ్యత, ప్రభుత్వ మద్దతు, వర్క్‌ప్లేస్ కల్చర్‌పై చర్చించారు.

## బ్రిగేడ్ సిటాడెల్ వెల్ఫేర్ అసోసియోషన్ ఎన్నికలు నేడే




ఎర్రగడ్డ. మేజర్ న్యూస్.. డివిజన్ పరిధిలో గల బ్రిగేడ్ సిటాడెల్ అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోసియోషన్ ఎన్నికలు ఆదివారం నిర్వ హిస్తునట్లు అపార్ట్ మెంట్ వాసులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెంబర్‌షిప్ ఉన్న 1050 మందితో ఈ ఎన్నికలు నిర్వహిస్తున్నాము. చట్ట ప్రకారం అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు అసిస్టెంట్ రిజిస్ట్రార్ యూసుఫ్ అలీ ఎన్నికల అధికారిగా ఉంటున్న ఎన్నికల్లో మూడు ప్యానల్స్ అలాగే కొందరు స్వతంత్ర అభ్యర్థులుగా పోటీలో ఉంటారని తెలిపారు. ఉదయం 8 నుండి 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించి రాత్రి ఫలితాలను ప్రకటించడం జరుగుతుందని పేర్కొంటు గెలుపొందిన డైరెక్టర్లు అధ్యక్ష్యులు, కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరుగుతుందని తెలిపారు.

# రహ్మత్‌నగర్ డివిజన్ అభివృద్ధికి మీ నాన్న ఎంతో కృషి చేశారు

### - మాగంటి గోపీనాథ్ కుమార్తెలతో ఆప్యాయతను పంచుకున్న ప్రజలు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధికి అలాగే ప్రజలతో మా నన్న గడిపిన మధుర క్షణాలని గుర్తు చేసుకోవడానికే నేడు రహ్మత్‌నగర్ డివిజన్‌లో పర్యటిస్తున్నామని జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ మాగంటి గోపీనాథ్ కుమార్తెలు మాగంటి అక్షర, దిశిరలు వెల్లడించారు. డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్‌హిల్స్, నవీన్ నగర్, ఇంద్రానగర్ ఫేజ్ 2, వినాయక్‌నగర్ బస్తీలో అక్షర దిశిర శనివారం పర్యటించారు. ఈ మేరకు ఇంటింటికి వెల్లి ప్రజలు ఎదుర్కుంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలను తెలుపగపోగ మీ నాన్న మాకు అండగా ఉంటు మేము తన దృష్టికి తీసుకవెళ్ళిన ప్రతీ సమస్య పరిష్కారానికి కృషి చేశారని ప్రజలు తమ ఆప్యాయతను పంచుకున్నారు. అనంతరం వినాయక్‌నగర్ చర్చి పాస్టర్ దంపతులు ప్రసాద్ ప్రమీల ప్రత్యేక ప్రార్థన చేసి అక్కాచెల్లెలను ఆశీర్వధించారు. బీఆర్ఎస్ నేతలు ప్రతీ బస్తీలో అక్షర దిశిరలను శాలువాతో సత్కరించి మాగంటి గోపీనాథ్ కుటుంబంపై తమకు ఉన్న నమ్మకాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంద్‌కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న రూ . 8000 కోట్ల ఇంటర్మీడియట్,డిగ్రీ, ఇంజనీరింగ్, పీజీ,బీఈడీ,ఫార్మా, పాలిటెక్నిక్ తదితర వృత్తి విద్యా కోర్సుల విద్యార్థుల బోధన మరియు ఉపకారవేతన ఫీజు బకాయిలను సత్వరమే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర నేతలు డిమాండ్ చేశారు. ఈ నెల 15 నుండి తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ %డ% పీజీ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్(టీపీడీపీఎం ఏ) , ఫెడరేషన్ ఆఫ్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ హయ్యర్ ఇనిస్టిట్యూషన్స్ (ఫతీ) వృత్తి విద్యా కళాశాలలు చేపట్టనున్న కళాశాలల బంద్ కు ఏఐవైఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర ప్రకటించారు. ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్యనారాయణ రెడ్డి భవన్ నుండి వై జంక్షన్ కూడలి వరకు చెవిలో పూలు పెట్టుకుని వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆర్. బాలకృష్ణ మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థుల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడాలని వారు డిమాండ్ చేశారు. బోధన రుసుములు, ఉపకార వేతనాల కోసం రాష్ట్రంలో ఏటా 12.50 లక్షల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకుం టున్నారని అన్నారు. ఇప్పటికే కోర్సులు పూర్తి చేసిన, చదు వుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈబీసీ విద్యార్థులకు ఉపకారవేతనాలు, బోధన ఫీజులు కలిపి 2021-25 విద్యాసంవత్సరం నాటికే రూ.7000 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు.మరల ఇప్పుడు 2025-26 విద్యా సంవత్సరానికి 1000కోట్ల అదనపు ఫీజులు అవసరం పడుతుందన్నారు. ఫీజుల విడుదల్లో ఆలస్యం, సంక్షేమ శాఖలు విడుదల చేసిన బిల్లులు ట్రెజరీల్లో పెండింగ్లో ఉండడంతో విద్యార్థులు ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాల కోసం అప్పులు చేసి కళాశాలల్లో ఫీజులు చెల్లించి ధ్రువీకరణ పత్రాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఫీజు బకాయిలను సంక్షేమ శాఖల ద్వారా కళాశాలలకు టోకెన్లు ఇస్తున్నా, ట్రెజరీ నుండి మాత్రం నిధులు మంజూరు కావడం లేదని ఆరోపిం చారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావ డానికి ముందు ఎన్నికల ప్రచారంలో నేతలు బోధన ఫీజుల బకాయిలను విడుదల చేస్తామని విద్యార్థుల పక్షాన ఉంటామని హామీ ఇచ్చారని, కానీ ఆ హామీని ప్రస్తుతం విస్మరిస్తున్నట్లు అనుమానం కలుగుతోందని వారు ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, ఉపాధ్యక్షుడు కె. కళ్యాణ్,రాజ్ కుమార్, మహేష్, విశాల్, నితిన్,కార్తీక్, భరద్వాజ్, రాణా, నదీమ్, కిషోర్,ప్రభాకర్, సుధీర్ లతో పాటు 20మంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, HYDERABAD DISTRICT
AT; HYDERABAD
O.S. No. 3478 OF 2025
BETWEEN:
1 Valaboju.Kiran Kumar, s/o. Late Valaboju.Srirangam, 2. Valaboju Praveen Kumar, s/o. Late Valaboju.Srirangam, Aged About 37 years, Occ: Business, Both are R/o. Ho.No.5-1-284, Gowliguda, Jambagh, Nampally Mandal, Begumbazar, Hyderabad Telangana State, Pin 500 012 ..Plaintiffs
AND
1. The Tahsildar, Nampally Mandal, Hyderabad District.
2. All the Concerned .. Defendants
Whereas the above named Plaintiffs have filed the above suit seeking the declaration as legal heirs ofLate Valaboju.Srirangam. Therefore, all concerned are hereby requested to appear before the Hon'ble court at 10.30 A.M. on 23-09-2025 either in person or through Counsel duly instructed if you have any objection. Otherwise the matter will be heard and decided exparte in your absence.
SUIT SCHEDULE (A) PROPERTY OF "ABHINANDAN APARTMENTS":
All that the Properties bearing in GHMC Nos. 5-1-434, 5-1-434/1, 5-1-434/2. 5-1-497, 5-1-497/1, 5-1-497/2, 5-1-498, 5-1-498/1, 5-1-498/2, 5-1-498/3, 5-1-498/4, and 5-1 498/5, total admeasuring 928.00 Sq.yards or 767.36 Sq. meters, situated at Putlibowl Hyderabad. Telangana State. is bounded by:- NORTH : ROAD. SOUTH: MAIN ROAD M.J.MARKET. EAST:NEIGHBOURS PROPERTY GHMC No.5-1-497.WEST: NEIGHBOURS PROPERTY
SCHEDULE "B" PROPERTY SHOP NO.G-16
All that the Property Ground Floor Shop bearing No.G-16, In Complex Known as "ABHINANDAN APARTMENTS" Super Built up area admeasuring 230.00 Sq.feets, along with an undivided Share of Land 05.00 Sq.yards, (Out of 928.00 Sq.yards), including Common Area 30% with amenities easmentry rights, GHMC No. 5-1-434, 5-1-434/1, 5-1-434/2, 5-1-497, 5-1-497/1, 5-1-497/2, 5-1-498, 5-1-498/1,5-1-498/2, 5-1-498/3, 5-1-498/4, and 5-1-498/5, Situated at Putlibowli, Hyderabad. Telangana State, is bounded by: NORTH : SHOP NO.G-4, SOUTH : CORRIDOR AND ROAD.EAST : SHOP NO,G-5. WEST : SHOP NO. G-17
(by order) (Bumanandham Ganji)
Yadasu Naresh Kumar
Advocates, Hyd. Ph: 9392552949

# టెక్స్ అకాడమీ మెగా జాబ్ మేళా

### - వెయ్యి మందికి పైగా విద్యార్థులు హాజరు




హైదరాబాద్, మేజర్ న్యూస్: భారతదేశంలో ప్రముఖ నైపుణ్యాభివృద్ధి సంస్థల్లో ఒకటైన టెక్స్ అకాడమీ సికింద్రాబాద్లో మెగా జాబ్ మేళా నిర్వహించింది. దేశవ్యాప్తంగా ఎనిమిది బ్రాంచుల నుంచి వెయ్యి మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. 22 కంపెనీలు, 45 మంది రిక్రూటర్లు ఐటీ, బీఎఫ్ఎస్ఐ, డిజిటల్ మార్కెటింగ్, మెడికల్ కోడింగ్, ఆటోసీఏడీ, బీఐఎం వంటి 30 విభాగాల్లో అవకాశాలు అందించారు. ఆన్-ది-స్పాట్ ఇంటర్వ్యూలు, ప్లేస్‌మెంట్ ఆఫర్లు ఇచ్చారు. నిపుణులచే కెరీర్ కౌన్సెలింగ్, మాక్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. 520 పైగా విద్యార్థులకు ప్లేస్‌మెంట్‌లు లభించాయి. ఈ సందర్భంగా టెక్స్ అకాడమీ మేనేజింగ్ డైరెక్టర్ జహీరుద్దీన్ షేక్ మాట్లాడుతూ విద్యార్థులకు పరిశ్రమకు తగ్గ నైపుణ్యం అందించి ప్రముఖ రిక్రూటర్లతో కలపడమే లక్ష్యమన్నారు. ఈ జాబ్ మేళా వివిధ రంగాల్లో కెరీర్‌ను అభివృద్ధి చేయడంలో మరో ముందడుగుగా చెప్పవచ్చున్నారు. టెక్స్ అకాడమీ 14 ఏళ్లలో 4 రాష్ట్రాల్లో 8 శాఖల ద్వారా కార్యకలాపాలు నిర్వహిస్తోందన్నారు.. రిక్రూటింగ్ భాగస్వాములుగా పెట్రోకాన్ ఇంజినీర్స్, క్యామెల్ క్యూ సాఫ్ట్‌వేర్, జెనెసిస్ ఇన్ఫో ఎక్స్, సువిధా సాఫ్ట్‌వేర్, కపిల్ ఐటీ, సాఫ్ట్‌పాల్, igebra.ai, అభిరాం ఐటీ సొల్యూషన్స్ తదితర కంపెనీలు కలవన్నారు.

ANWARUL ULOOM COLLEGE
FOR COMPUTER STUDIES
Approved by AICTE, Affiliated to Osmania University & Recognized by Govt.of TG.
New Mallepally Hyderabad 500001. (Muslim Minority Institution)
ADMISSIONS NOTIFICATION
For category "B" Seats (Management Quota)

| Course | Total Intake | "B" Category |
|---|---|---|
| MBA | 60 | 18 |

Admissions will be made on merit in order of preference as per Telangana State Norms.

ANWARUL ULOOM COLLEGE
OF BUSINESS MANAGEMENT
Approved by AICTE, Affiliated to Osmania University & Recognized by Govt.of TG.
New Mallepally Hyderabad 500001.
(Muslim Minority Institution)
ADMISSIONS NOTIFICATION
For category "B" Seats (Management Quota)

| Course | Total Intake | "B" Category |
|---|---|---|
| MBA | 300 | 90 |
| MCA (Self Finance) | 60 | 18 |

Admissions will be made on merit in order of preference as per Telangana State Norms. Application can be obtained and submitted from the college campus on all working days from 15/09/2025 to 01/10/2025 on payment of Rs.1000/- towards application and registration between 10 am to 4 pm. Further Details contact: 7780606642, 9885062290.

# శంకర్‌పల్లి దారి దోపిడీ కేసులో ప్రధాన సూత్రధారి కారు డ్రైవర్

## ఏడుగురిని అరెస్టు చేసిన పోలీసులు






మాదాపూర్,మేజర్ న్యూస్ : హైదరాబాద్ శివారు శంకర్‌పల్లి ప్రాంతంలో పట్టపగలు దారి దోడీపి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో పోలీసులు ఏడుగురిని అరెస్టు చేశారు. జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి స్టీల్ వ్యాపారి డ్రైవర్ మధు అని గుర్తించారు.ఈ దోపిడీకి సంబంధించిన వివరాలను సీపీ అవినాష్ మొహంతి వెల్లడించారు. ప్రధాన సూత్రధారి స్టీల్ వ్యాపారి దగ్గర డ్రైవర్‌గా పనిచేస్తున్న మధు అని పోలీసులు నిర్ధారించారు. వికారాబాద్ నుంచి రూ. 40 లక్షల నగదు తీసుకొస్తుండగా సినీ ఫక్కీలో దొంగలు దాడి చేసినట్లు డ్రామా క్రియేట్ చేసిన మధు.. తన గ్యాంగ్‌తో కలిసి ఈ నేరానికి పాల్పడ్డాడు.ఘటన వివరాల్లోకి వెళితే.. మేడ్చల్ జిల్లా కీసరకు చెందిన స్టీల్ వ్యాపారి రాకేశ్ అగర్వాల్ తన వ్యాపారానికి సంబంధించిన రూ. 40 లక్షలు వసూలు చేయడానికి తన డ్రైవర్ మధు, సహాయకుడు సాయిబాబాను శుక్రవారం ఉదయం వికారాబాద్ పంపించాడు. డబ్బు తీసుకుని వీరు కారులో తిరిగి వస్తుండగా.. శంకర్‌పల్లి మండలం హుస్సేన్‌పూర్-పర్వేద గ్రామాల మార్గంలోకి రాగానే వెనుక నుంచి వచ్చిన మరో కారు ఢీకొట్టింది. ఆ తర్వాత ఆ కారు రోడ్డుకు అడ్డంగా ఆగిపోయింది.మాస్కులు ధరించిన ముగ్గురు వ్యక్తులు కారు దిగి, డ్రైవర్ మధు, సహాయకుడు సాయిబాబాను రాయితో కారు అద్దం పగలగొట్టి నకిలీ తుపాకీ, కత్తితో బెదిరించారు. వారు భయపడి డబ్బుల బ్యాగ్ ఇవ్వగానే నిందితులు కారులో పరారయ్యారు. అయితే వారు నాలుగు కిలోమీటర్ల దూరం వెళ్ళగానే కొత్తపల్లి వద్ద దొంగలు ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొని బోల్తా పడింది. ఈ క్రమంలో డబ్బులున్న బ్యాగులో కొంత మొత్తం కింద పడిపోయింది. నిందితులు సుమారు రూ. 8.5 లక్షలు అక్కడే వదిలేసి మిగతా డబ్బుతో పారిపోయారు.ఈ ఘటనపై మధు, సాయిబాబా పోలీసులకు సమాచారం అందించారు. అటుగా వచ్చిన శంకర్‌పల్లి పోలీసులు బోల్తా పడిన కారును రోడ్డుపై చెల్లాచెదురుగా పడి ఉన్న డబ్బును చూసి ఆశ్చర్యపోయారు. స్థానికుల నుంచి ఎనిమిదిన్నర లక్షలు స్వాధీనం చేసుకున్నారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు, నిందితులు ఉపయోగించినది నకిలీ తుపాకీ అని గుర్తించారు. అంతేకాకుండా బోల్తాపడిన కారులో పుర్రెలతో చేసిన దండలు, మద్యం సీసాలు కూడా లభ్యమయ్యాయి. ఆ కారు జడ్చర్ల కు చెందిన వ్యక్తిదిగా గుర్తించి అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు.దర్యాప్తులో భాగంగా పోలీసులకు ఈ కేసులో కొన్ని అనుమానాలు కలిగాయి. మొత్తం సంఘటనను పరిశీలించగా ఇది దారి దోపిడీ కాదని.. పక్కా ప్లాన్ ప్రకారమే ఘటన జరిగి ఉంటుందని గ్రహించారు. ఈ మేరకు డ్రైవర్ మధుపై అనుమానంతో విచారణ వేగవంతం చేశారు. వికారాబాద్ నుంచి నగదు తీసుకు వస్తున్న విషయాన్ని డ్రైవర్ మధు తన గ్యాంగ్‌కు చెప్పి.. దోపిడీకి సంబంధించిన మొత్తం ప్రణాళికను సిద్ధం చేశాడని పోలీసులు కనుగొన్నారు. మధు, సాయిబాబా పై దాడి చేసినట్లు నటించి.. మిగతా దుండగులు డబ్బుతో పారిపోయినట్లు నిర్ధారించారు. ఈ దోపిడీకి ప్రధాన సూత్రధారి డ్రైవర్ మధు అని తేలింది.ఈ కేసును ఛేదించడానికి పోలీసులు నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు చేపట్టారు. శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ దోపిడీకి పాల్పడిన ఏడుగురిని జడ్చర్లలో శుక్రవారం అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేశారు. ఈ అరెస్టులతో కేసు కొలిక్కి వచ్చింది. డ్రైవర్ మధు ఒక మహా నటుడి మాదిరిగా నటించి.. తనపై దాడి జరిగినట్లు నమ్మించడానికి ప్రయత్నించినట్లు పోలీసులు వెల్లడించారు.

# ఉత్సాహంగా ఫ్రెషర్స్ డే వేడుకలు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :స్టాన్లీ మహిళా ఇంజనీరింగ్ కళాశాల నందు శనివారం ఇంజనీరింగ్ మొదటి ఏడాది విద్యార్థుల స్వాగత దినోత్సవం (ఫ్రెషర్స్ డే) వేడుక ఘనంగా నిర్వహించడం జరిగింది. అబిడ్స్ లోని కళాశాలలో ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదివే విద్యార్థులు మొదటి సంవత్సరం లో ప్రవేశించిన విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలుకుతూ అనేక సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. కళాశాల స్టూడెంట్ సపోర్ట్ సిస్టం డైరెక్టర్ డాక్టర్ వి. అనురాధ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. బి ఎల్ రాజు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. కొత్తగా అడుగుపెట్టిన మొదటి సంవత్సరం విద్యార్థులకు సాదర స్వాగతం పలికారు. మొదటి సంవత్సరం విద్యార్థులు ఒక కొత్త ప్రయాణాన్ని మొదలుపెట్టారని, ఈ నాలుగేళ్ల ప్రయాణంలో సంపాదించే జ్ఞానం, అనుభవం, స్నేహ సంబంధాలు, జీవితాంతం ఉంటాయని చెప్పారు. ఇంజనీరింగ్ విద్య అంటే కేవలం పుస్తక జ్ఞానమే కాదని, ఇది ఆవిష్కరణలకు, సమస్య పరిష్కారాలకు, సమాజ సేవకు ఒక పునాది అని తెలియజేశారు. తరగతి గదిలో నేర్చుకునే విషయాల కంటే ఎక్కువగా సాంఘిక, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ, ప్రాజెక్టుల్లోను, టీం వర్క్ లోను పొందే అనుభవము ఒక పూర్తి ఇంజనీర్గా తీర్చిదిద్దుతుందని తెలియజేశారు. డైరెక్టర్ డా. వి అనురాధ మాట్లాడుతూ, విద్యార్థులకు చదువుతోపాటు కళలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో అవసరమని వాటి వల్లనే సృజనాత్మకత పెంపొందుతుందని తెలియజేశారు. నూతన విద్యార్థుల స్వాగతోత్సవ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, కరెస్పాండెంట్ కే కృష్ణారావు , మేనేజ్మెంట్ సభ్యులు టి రాకేష్ రెడ్డి , ఆర్ ప్రదీప్ రెడ్డి , డీన్ ప్రొఫెసర్ ఏ వినయ్ బాబు , వైస్ ప్రిన్సిపల్ డా. బి వి రమణ మూర్తి , అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ఏ రమేష్ పాల్గొని విద్యార్థులను మరియు అధ్యాపకులను అభినందించారు.

# శ్రీ మత్ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవానికి రండి

### కౌలె జగన్నాథంకు ఆహ్వాన పత్రిక అందజేసిన అల్మాస్‌గూడ శ్రీ విశ్వ బ్రాహ్మణ సంఘం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః శ్రీ విశ్వ బ్రాహ్మణ సంఘం అల్మాస్‌గూడ వారి ఆధ్వర్యంలో ఈనెల 17 వ తేదీన బుధవారం అల్మాస్‌గూడలోని చప్పిడి అడివిరెడ్డి గార్డెన్స్‌లో జరుగనున్న శ్రీ మత్ విరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవానికి హాజరు కావాలని యజ్ఞ నిర్వాహకులు, అల్మాస్‌గూడ శ్రీ విశ్వబ్రాహ్మణ సంఘం ప్రతినిధులు కోరారు. ఈ మేరకు అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదంను బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి సాగర్ కాంప్లెక్స్‌లోని వారి కార్యాలయంలో కలిసి యజ్ఞ మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేస్తు ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగన్నాదం మాట్లాడుతూ తెలంగాణలో ఉన్న విశ్వకర్మలంతా ఏకతాటిపై ఉండి విశ్వకర్మ మహానుబావుడి యజ్ఞ మహోత్సవాన్ని ఘనంగాజరుపుకోవాలని కోరారు.

# కోటి 20 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమం, బస్తీల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే దానం నాగేందర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ ఆధ్వర్యంలో కోటి 20 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రెడ్డి కాలనీ, రామ్ కోటి, షేర్ గెట్ ప్రాంతంలో సీసీ రోడ్లు, సీవరేజ్ , మంచినీటి పైప్ లైన్ ల ఏర్పాటుతో దశాబ్దాల సమస్యకు పరిష్కారం చూపమని అన్నారు. రాబోయే రోజుల్లో అన్ని సమస్యలను కార్పొరేటర్ ఆధ్వర్యంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేటర్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే దానం నాగేందర్ చొరవతో డివిజన్ ను అభివృద్ధిలో పరిగెత్తిస్తున్నామని అన్నారు. డివిజన్ సమస్యలను చెప్పిందే తడువుగా ఎమ్మెల్యే నిధులను కేటాయించి మాకు అండగా నిలుస్తున్నందుకు సంతోషంగా ఉందని చెప్పారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామన్ గౌడ్ మాట్లాడుతూ, హిమాయత్ నగర్ కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా మారుతుందని అన్నారు. డివిజన్ అభివృద్ధికి సహకరిస్తున్న దానం నాగేందర్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ‘ఏరియల్ కేబుల్ ఆపరేటర్ల సమాఖ్య’ మహాధర్నా!!




ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః ఏరియల్ కేబుల్ ఆపరేటర్ల సమాఖ్య(ఎఫ్ఏసీఓ-ఫాకో) ఇందిరా పార్కు వద్దగల ధర్నా చౌక్‌లో మహాధర్నా నిర్వహించారు. తెలంగాణ అంతటా తరచుగా జరుగుతున్న ఫైబర్ కేబుల్ కోతలపై ఈ ధర్నా జరిగింది.దీనివల్ల లక్షలాది గృహాలు, వ్యాపారాలు, విద్యాసంస్థలు తీవ్ర అసౌకర్యానికి గురికావడం ,కేబుల్ ఆపరేటర్లు తీవ్ర నష్టాల్లో కూరుకుపోవడం జరుగుతుందని ‘ఫాకో’ నేతలు ఆవేదన వ్యక్తం చేసారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్,చీకోటి ప్రవీణ్, బీజేపీ నేత బూర నర్సయ్యగౌడ్ ధర్నాకు సంఘీభావం తెలిపారు. ప్రభుత్వానికి 18 జీఎస్టీ, 8 శాతం ఏజీఆర్ చెల్లించినప్పటికి ,డీఓటీ, ట్రాయ్ మార్గదర్శకాలకు అనుగుణంగా సేవలు అందిస్తున్నామని ఫాకో అధ్యక్షులు సతీశ్ బాబు పేర్కొన్నారు.కేబుల్స్‌ను కట్ చేయడం ఆపి క్రమబద్దీకరణకు స్పష్టమైన టైం లిమిట్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఫాకో నేతలు కోరారు.భూగర్భ, క్లాంప్ ఆధారిత సింగిల్ ఫైబర్ వ్యవస్థలు అమలు అయ్యేవరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లను అందించాలని కోరారు.టీ-ఫైబర్, ట్రాన్స్‌కో, జెన్‌కో ద్వారా స్థిరమైన సింగిల్ ఫైబర్ కేబుల్ నిర్వహణ వ్యవస్థను ప్లాన్ చేయడానికి ఏఎస్పీ, ఎంఎస్ఓలు , ఆపరేటర్లతో వాటాదారుల సంప్రదింపులు జరపాలని సూచించారు.రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఫాకోతో తక్షణమే చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ సూచించారు. బూర నర్సయ్యగౌడ్ మాట్లాడుతూ ఫాకో సమస్యల పరిష్కారం కోసం బీజేపీ అండగా ఉంటుందన్నారు. రేవంత్‌రెడ్డి ఈ రంగంలో వ్యాపారం చేసేందుకే ఈ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు ప్రయిత్నిస్తుందని ఆరోపించారు. ఫాకోనేతలు సతీశ్‌బాబు,శివాజీ, హరిగౌడ్, శ్రీశైలం, కరుణాకర్, కిశోర్ ఈ ధర్నాను సమన్వయం చేసారు. తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లాల నుండి ఫాకో ప్రతినిధులు పాల్గొన్నారు.

# కార్పొరేటర్ కమిట్‌మెంట్ వర్క్‌కు కృతజ్ఞతలు




హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : అవంతి నగర్ లో మాన్ హెూలు పై మూతకు బదులు చెట్టు మొద్దును ఉంచిన వార్త శనివారం సూర్యాపత్రికలో వచ్చిన విషయం విధితమే. దీనిపై స్పందించిన స్థానిక కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ జిహెచ్ఎంసి అధికారులతో తక్షణమే మాట్లాడి , నూతన మాన్హోల్ మూతను ఏర్పాటు చేసి జరగబోయే ప్రమాదాన్ని అరికట్టారు. కార్పొరేటర్ కమిట్మెంట్ పనికి సంతోషించిన బస్తీ వాసులు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతిరోజు ఒక గంట వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారు : పిఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఎల్లమ్మబండ చౌరస్తాలోనీ గుడ్ విల్ హోటల్ పైన నూతనంగా ఏర్పాటు చేసిన బెల్ ఫిట్నెస్ స్టూడియోని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, జగద్గిరిగుట్ట సీఐ నరసింహ తో కలిసి ముఖ్యఅతిథిగా పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ గాంధీ మాట్లాడుతూ బెల్ ఫిట్నెస్ స్టూడియో ను ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని అన్నారు. ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. ప్రస్తుత సమాజంలో వ్యాయామం కేవలం శారీరక దారుఢ్యం కొరకే కాకుండా మనిషి ఆరోగ్యానికి ఎంతైనా అవసరం అన్నారు. ప్రతి మనిషి కూడా ప్రతిరోజు ఒక గంట వ్యాయామం చేస్తే ఆరోగ్యంగా ఉంటారన్నారు. క్రమశిక్షణ ఆరోగ్యం ఉన్న మనిషి సూపర్ సక్సెస్ అవుతాడు అనడంలో ఏలాంటి సందేహం లేదని తెలియచేసారు. ఫిట్నెస్ స్టూడియో యజమాని ఆఫీజ్ పటేల్ మాట్లాడుతూ 3000 స్క్వేర్ ఫీట్లలో ఇంపోర్టెడ్ ఎక్విప్మెంట్తో ఫిట్నెస్ స్టూడియో ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ మా ఫిట్నెస్ స్టూడియోను సందర్శించవలసిందిగా కోరుతూ ప్రారంభ ఆఫర్లు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, ఫిట్నెస్ స్టూడియో యాజమాన్య కుటుంబ సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు కంటి సమస్య ఉండకూడదన్నదే నా సంకల్పం

ఎర్రగడ్డ.మేజర్‌న్యూస్.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం బస్తీలలో నివసిస్తున్న ఎక్కువ శాతం పేద ప్రజలకు ఇక ముందు ఎలాంటి కంటి సమస్య ఉండకూడదన్నదే నా సంకల్పం అని టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి అంజన్ కుమార్ యాదవ్ స్పష్టం చేశారు. డివిజన్ పరిధిలోని ఫాతిమానగర్ కమ్యూనిటీ హాల్‌లో ఏకేవై ఫౌండేషన్ ఆద్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అంజన్ కుమార్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపకపోవడంతో చాలా మందికి కంటి సమస్యలు తీవ్ర స్థాయిలో ఉంటున్నాయి. పరిక్షలు నిర్వహించి అద్దాలు, మందులు అవసరమైన వారికి క్యాటరక్ సర్జరీ చేయడానికి కృషి చేస్తున్నానని తెలియజేస్తు ఏకేవై ఫౌండేషన్ సభ్యులను అంజన్ కుమార్ యాదవ్ అభినంధించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పిసిసి అధికార ప్రతినిధి గౌరి శంకర్, కాంగ్రెస్ పార్టీ నేతలు మోసిన్ ఖురేషి , ఎర్రకృష్ణ కుమార్, బస్తీ



సంక్షేమ సంఘం అధ్యక్ష్యులు ఫయాజ్ ఖాన్, స్థానిక నేతలు బాలరాజ్, వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు గురు బ్రహ్మ నగర్ బస్తీని సందర్శించనున్న విజయ రెడ్డి



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ డివిజన్, గురుబ్రహ్మ నగర్ నందగిరి హిల్స్, రోడ్ నెంబర్ 69 లో కొంతమంది అధికారులు ప్రైవేట్ వ్యక్తులకు రోడ్డు కోసం తమ గుడిసెలను అక్కడ నుండి తొలగించాలని స్థానికులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని గురు బ్రహ్మ నగర్ ప్రజలు ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గము, కార్పొరేటర్ పి విజయ రెడ్డి ని కలిసి తెలియజేశారు. పి.విజయ రెడ్డి ని రేపు గురుబ్రహ్మ నగర్ బస్తీని సందర్శించి తమకు అండగా నిలవాలని కోరారు, విజయారెడ్డి వారికి భరోసానిస్తూ రేపు గురు బ్రహ్మ నగర్ బస్తీని సందర్శిస్తానని పి విజయ రెడ్డి హామీ ఇచ్చారు.

## పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలి

### కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : గౌతంనగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలలో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ కోరారు. ఈ మేరకు శనివారం ఆమె, జోనల్ కమిషనర్ రవికిరణ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. తన వినతికి జెడ్సీ సానుకూలంగా స్పందించి, నిధుల మంజూరుకు తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆ ర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## తరుణ ఎన్ క్లేవ్‌లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు : కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: తరుణ ఎన్ క్లేవ్ లో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కా రానికి చర్యలు తీసుకుంటానని వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ క్యానం రాజ్య లక్ష్మి అన్నారు. శనివారం వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీనగర్ కాలనీ తరుణ ఎన్ క్లేవ్ లో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తమ కాలనీలో రోడ్డు, డ్రైనేజీ, దోమలు బెడద,విద్యుత్ దీపాలు , పారిశుద్ధ్య సమస్యలను, విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ సమ స్యలను స్థానికులు, కార్పొరేటర్ కు వివరిం చారు. దీనికి వెంటనే స్పందించిన కార్పొరేట ర్ రాజ్యలక్ష్మి ఎలక్ట్రికల్ ఏఇ శ్రీనివాస్ తో మాట్లాడి విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ కెపాసిటీ పెంచాలని కోరారు. అదే విధంగా వీధి దీపా లు సమస్యపై స్ట్రీట్ లైట్స్ ఏఇ వెంకటేష్ తో మాట్లాడారు. దోమల బెడద నివారణకు ఫాగింగ్ ముమ్మరం చేయాలని ఎంటమాలజీ ఏఈ వనజను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీ వాసులు తన దృష్టికి తీసుకుని వచ్చిన సమస్యలన్నీ తప్పకుండా పరిష్కరి స్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ జయకు మార్, సెక్రటరీ సురేష్, కమిటి సభ్యులతో పాటుగా, ఈస్ట్ ఆనంద్ బాగ్ వెల్ఫేర్ అసోసి యేషన్ జనరల్ సెక్రటరీ సుబ్రహ్మణ్యం, కోశాధికారి రవికుమార్, బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, గోపాల్ యాదవ్, కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై నేడు దిల్‌కుష్‌నగర్‌లో బండి రమేష్ పాదయాత్ర : యుగంధర్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ ప్రజా పాలనలో ప్రజలను భాగస్వాములను చేస్తూ సంక్షేమ పథకాలు చేరవేస్తూ ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పాలనను మరింత పటిష్టం చేసేందుకు బండి రమేష్ పాదయాత్ర చేస్తున్నట్లు ఏ బ్లాక్ అధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ తెలిపారు. ఆదివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు బాలానగర్ డివిజన్ లోని దిల్కుష్ నగర్ లో టీపీసీసీ ఉపాధ్యక్షులు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాదయాత్ర నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం, మహిళా విభాగం, కార్మిక విభాగం, విద్యార్థి విభాగం తదితర విభాగాల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు పాల్గొనాలని కోరారు.

## బూటకపు ఎన్‌కౌంటర్లపై విచారణ అవసరం




హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : చత్తీస్గడ్ గరియాబాద్ ఎన్కౌంటర్ బూటకమని, ఈ ఎన్కౌంటర్లపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని తెలంగాణ పౌరహక్కుల సంఘం నేతలు డిమాండ్ చేశారు. తెలంగాణ పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ , ప్రధాన కార్యదర్శి ఎం నారాయణ రావు, హైదరాబాద్ అధ్యక్షుడు డి హనుమంతరావు శనివారం హైదర్గూడా ఎన్ఎస్ఎస్ భవనంలో విలేకరులతో మాట్లాడారు. మధ్య భారతంలో 21 నెలలుగా కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న ఆపరేషన్ కగార్ హత్యాకాండలో మారణ హోమం జరుగుతున్నదని ఆవేదన చెందారు. ఇప్పటివరకు జరిగిన 72 ఎన్కౌంటర్లలో 670 మంది వరకు హత్యకు గురైనట్లు చెప్పారు. ఈనెల 11న గరియా బంద్ జిల్లాలో జరిగిన ఎన్కౌంటర్లో పదిమందినీ పట్టుకొని ఎన్కౌంటర్లో చనిపోయినట్లుగా ప్రకటించారు. మోడీ, అమిత్ షా నిరంకుశ హత్యాకాండ వైఖరిని అందరం ప్రశ్నించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ఈ బూటకపు ఎన్కౌంటర్లలో మావోయిస్టుల కన్నా ఆదివాసీలే ఎక్కువగా ఉన్నారని చెప్పారు. ప్రజాస్వామిక వాదులందరూ కేంద్రంపై ఒత్తిడి తెచ్చి శాంతి చర్చలు కొనసాగించాలని పౌర హక్కుల సంఘం తరఫున వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పౌర హక్కులనేతలు సుదర్శన్, ఈసీ మెంబర్ పీఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన అంతర్జాతీయ ఇంజనీరింగ్ సదస్సు




మాదాపూర్ మేజర్ న్యూస్ : అమెరికన్ సొసైటీ ఆఫ్ మెకానికల్ ఇంజనీర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ మెకానికల్ ఇంజనీరింగ్ కాంగ్రెస్,ఎక్స్‌పోజిషన్ తొలిసారిగా భారతదేశంలో, హైదరాబాద్‌లో విజయవంతంగా ముగిసింది. సెప్టెంబర్ 10 నుంచి 13 వరకు హైదరాబాద్ లోని హెచ్ఐసీసీ ( ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్లో ) జరిగిన ఈ సదస్సులో ప్రపంచవ్యాప్తంగా 500 మందికి పైగా స్పీకర్లు, 1,500 మంది ప్రతినిధులు, అలాగే 75 ప్రదర్శనకారులు పాల్గొన్నారు. ఇంజనీరింగ్ రంగంలో ఆవిష్కరణలు, సుస్థిర పరిష్కారాలు, అంతర్జాతీయ సహకారం వంటి కీలక అంశాలపై ఈ సమావేశంలో లోతైన చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా భారతీయ ఇంజనీర్లకు ప్రపంచ నిపుణులతో ఆలోచనలు పంచుకోవడంతో పాటు కొత్త భాగస్వామ్యాలు ఏర్పరచుకునే అద్భుతమైన అవకాశం లభించిందని నిర్వాహకులు తెలిపారు. భారతదేశంలో ఇంజనీరింగ్ రంగానికి అపార అవకాశాలు ఉన్నాయని గుర్తించిన ఏ ఎస్ ఎం ఈ అధికారులు, యువ ఇంజనీర్ల నైపుణ్యాభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు.

# వనస్థలిపురంలో 24 నుంచి శ్రీ వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

## బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ – హాజరైన ఎసిపి కాశిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః వనస్థలిపురంలోని శ్రీ శ్రీ శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈనెల 24వ తేదీ నుంచి శ్రీ వారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఇందుకు సంబందించిన బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను దేవాలయ కమిటి శనివారం ఆవిషకరించింది. ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వనస్థలిపురం ఎసిపి కాశిరెడ్డి, ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్యలు హాజరై ఆలయ కమిటి సభ్యులు, భక్తుల సమక్షంలో ఆహ్వాన పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య మాట్లాడుతూ వనస్థలిపురంలోని శ్రీ శ్రీ శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులను రక్షిస్తున్నటువంటి శ్రీ వారి బ్రహ్మోత్సవాలను తిరుమలలో ఏ విధంగా జరుపబడుతున్నవో అదే విధంగా మన వనస్థలిపురంలో శ్రీ వారి బ్రహ్మోత్సవాలు శ్రీశ్రీశ్రీ విజయేంద్ర సరస్వతి స్వామి వార్ల దివ్య ఆశీస్సులతో ఈనెల 24వ తేదీ నుండి అక్టోబర్ 3 వతేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆలయంలో ప్రతి రోజు నిత్య హోమాలు, నిత్య అన్నదానం, నిత్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని ఆయన వివరించారు. ఉత్సవాలలో భాగంగా ప్రత్యేక కళ్యాణము, సహస్రనామార్చన, పుష్పార్చన, కుంకుమార్చన, క్షీరాభిషేకము తదితర కార్యక్రమాలు జరుగుతాయని భక్తులు విశేషంగా హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ముఖ్య అతిధి ఎసిపి కాశిరెడ్డి మాట్లాడుతూ వనస్థలిపురంలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం శ్రీ వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరగడం సంతోషదాయకమని, ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉత్సవాలు ఘనంగా, ప్రశాంతంగా జరగడానికి తమ సహకారం కూడా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, జనరల్ సెక్రటరీ పి. సత్యనారాయణ, సహాయ కోశాధికారి జె. రామలక్ష్మి, ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరావు, సభ్యులు సునిల్‌కుమార్‌గౌడ్, రమేష్‌బాబు, ఎస్ఐ రవినాయక్, భక్తులు పాల్గొన్నారు.

# కృత్రిమ మేధ శక్తివంతమైంది, కానీ మానవ మేధస్సు అమూల్యం

**కరణ్ తోరానీ, తాన్యా ఘుప్రి, నమ్రత జోషిపురా, అంజలి గైక్వాడ్‌వైఫ్లో సమావేశంలో అనుభవాలు**

**ప్రతి విజయవంతమైన బ్రాండ్ వెనుక దీర్ఘకాల కృషి ఉంటుంది" పల్లవి జైన్, చైర్‌పర్సన్, వైఫ్లో**



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఫ్యాషన్ అంటే కేవలం వస్త్రం మాత్రమే కాదుబీ అది భావోద్వేగం, వ్యక్తిత్వం, సంస్కృతి," అన్నారు నలుగురు ప్రముఖ ఫ్యాషన్ ప్రతినిధులుకరణ్ తోరానీ, తాన్యా ఘుప్రి, నమ్రత జోషిపురా, అంజలి గైక్వాడ్. వీరు వైఫ్లో (యంగ్ ఫిక్కి లేడీస్ ఆర్గనైజేషన్) చైర్‌పర్సన్ పల్లవి జైన్‌తో కలిసి 'స్టైల్ స్పీక్స్ స్ట్రాటేజీ' పేరుతో శనివారం సాయంత్రం బంజారాహిల్స్, పార్క్ హయత్‌లో జరిగిన చర్చలో పాల్గొన్నారు. పల్లవి జైన్ మాట్లాడుతూ "జ్ఞానం శక్తి. నేడు జ్ఞానాన్ని పాఠ్యపుస్తకాలు లేదా సమావేశ గదులలో కాదు, స్టైల్, సృజనాత్మకత, వ్యూహం అనే భాషలో పంచుకుంటున్నాం. ఫ్యాషన్ కేవలం ధరిస్తే చాలు అనేది కాదుఅది ఆర్థిక వ్యవస్థలకు బలాన్నిస్తుంది, ఆవిష్కరణలకు దారితీస్తుంది, ఒక గుర్తింపునిస్తుంది. ప్రతి ట్రెండ్ వెనుక ఒక కథ ఉంటుంది, ప్రతి డిజైన్ వెనుక వ్యూహం ఉంటుంది, ప్రతి విజయవంతమైన బ్రాండ్ వెనుక పట్టుదలతో కూడిన సంవత్సరాల ప్రయాణం ఉంటుంది" అన్నారు. కరణ్ తోరానీ (డిజైనర్, తోరాని వ్యవస్థాపకుడు) మాట్లాడుతూ "ఫొటోగ్రఫీ పెయింటింగ్‌ను చంపలేదని, %ాూ×% కూడా ఫ్యాషన్ డిజైన్‌ను చంపదు. ఇది డిజైన్‌ను మరింత అభివృద్ధి చేస్తుంది. రొటీన్ పనులను %ాూ×% చేపడుతుంది కానీ క్రియేటివ్ డైరెక్షన్, కథనం, సస్టైనబిలిటీ, ఎమోషనల్ బ్రాండింగ్ వంటి విషయాలలో డిజైనర్లు మరింత లోతుగా పనిచేస్తారు. నమ్రత జోషిపురా (అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన డిజైనర్) మాట్లాడుతూ "భారత ఫ్యాషన్ ఇక భౌగోళిక పరిమితులకు పరిమితం కాలేదు. మన క్రాఫ్ట్ ప్రపంచవ్యాప్త భాష కలిగి ఉంది. దాన్ని ఆధునిక రూపకల్పనలతో మిళితం చేసినప్పుడు అది ప్రపంచ మహిళలతో అనుసంధానం అవుతుంది" అన్నారు.

## నేడు మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపును పురస్కరించుకుని పాత నగరంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ దారి మళ్ళింపు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపును పురస్కరించుకుని ఆదివారం పాత నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 8.00 గంటలనుంచి రాత్రి 8.00 గంటలవరకు తాత్కలికంగా ట్రాఫిక్‌ను దారిమళ్ళిస్తున్నట్లు, వాహనాదా రులు తమ రాకపోకలు కొనసాగించేవారు,దారిమళ్ళించిన ప్రత్యామ్నాయ మార్గాల్లో రాకపోకలు కొనసాగించి, తమ పోలీసులకు సహకరించాలని నగర ట్రాఫిక్ జాయింట్ కమీషనర్ డి. జోయల్ డేవిస్ కోరారు. మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు ప్రధానంగా ఫలక్‌నుమా,ఇంజన్ బౌలి,నాగులచింత చౌరస్తా రోడ్డు,హిమ్మత్‌పురా జంక్షన్,ఓల్గా ,హరిబౌలి,పంచ్ మొహాల్లా, చార్మినార్,గుల్జర్‌హౌజ్,ఫత్తర్‌ఘట్టీ, మదీనా జంక్షన్,ఢిల్లీ గేట్, నయాపూల్,ఎస్.జె.రోటరి జంక్షన్,దారుషిఫా, పురానీహవేలి, మీరాల ఒమండి,ఏతేబార్ చౌక్,అలీజా కోట్లా, బీబి బజార్, వోల్టా హోటల్,ఆఫజ్ల్‌గంజ్ టి చౌరస్తా, ఉస్మాన్‌గంజ్,ఎం.జె.మార్కెట్ చౌరస్తా,తాజ్ ఐలాండ్,నాంపల్లి టి జంక్షన్,హజ్ హౌజ్,ఏ.ఆర్.పెట్రోల్ పంప్ మార్గాల్లో మిలాద్ ఉన్ నబీ ఊరేగింపు కొనసాగుతున్న నేపథ్యంలో ఈ మార్గంలో తాత్కలికంగా ట్రాఫిక్‌ను దారిమళ్ళించడం జరిగిందన్నారు. ట్రాఫిక్ సమస్యలు నెలకుంటే,అత్య వసరం కోసం కమ్యూటర్ ట్రాఫిక్ హెల్ప్ లైన్ 9010203626 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

# మహిళా యూనివర్సిటీ విద్యార్థులను వేధించిన ప్రబుద్ధులు అరెస్ట్





హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : కోఠి లోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం హాస్టల్స్‌లో ఉండే మహిళా విద్యార్థు లను వేధించిన నిందితులను అరెస్టు అరెస్టు చేసినట్టు ఇన్స్పెక్టర్ కే నరసింహ వెల్లడించారు. మియా పూర్ ప్రశాంత్ నగర్ కు చెందిన డ్రైవర్ వృత్తి చేసుకుంటున్న పిళ్ళి శ్రీనివాస్ (23), కొంపల్లి కి చెందిన హౌస్ కీపింగ్ చేస్తున్న సురంపల్లి వెంకటేశ్వరల వర ప్రసాద్(19) ,బోరబండ క చెందిన డెలివరీ బాయ్ సముద్రాల హరీష్ (25) లుగా గుర్తించామని చెప్పారు.ఈ నిందితులు ఇతరుల ద్వారా విద్యార్థినుల ఫోన్ నంబర్లు సేకరించి, వాట్సాప్, కాల్స్ ద్వారా సంప్రదించారన్నారు. ఈ క్రమంలో విద్యార్థినుల వైవాహిక స్థితి, ఆరోగ్య సమస్యలు, సున్నితమైన గైనకాలజీ సంబంధిత ప్రశ్నలు అడిగి, చెకప్ కోసం మియాపూర్, దిల్‌సుఖ్‌నగర్, కూకట్‌పల్లి ప్రాంతాలకు రమ్మని ఒత్తిడి చేస్తారని అన్నారు. హెల్త్ చెక్‌అప్ పేరుతో విద్యార్థినులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తూ, విద్యార్థినులను నిరంతరం వేధిస్తూ, తప్పుడు సందేశాలను వారి సెల్ఫోన్లకు పంపించారని అన్నారు. ఈ విధానంలో వీరు "హాస్టల్ నుండి సుమారు 20 మంది అమ్మాయిలు కనిపించడం లేదు" అని అబద్ధపు సమాచారం పంపి విద్యార్థినుల్లో భయాందోళన కలిగించారని అన్నారు. ఈనెల 5 న మధ్యాహ్నం 2 గంటలకు వీరనారి చకలి ఇలమ్మ మహిళా విశ్వవిద్యాలయం (పూర్వంలో కోటి మహిళా కళాశాల) విద్యార్థుల వ్యవహారాల డైరెక్టర్ వినీతా పాండే ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టి నిందితులను అరెస్టు చేసినట్టు తెలిపారు. క్రైమ్ నంబర్ 202/2025, సెక్షన్ 78(2), 79 %దీూ , 72 ఌ% యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు.ఇన్స్పెక్టర్ కె. నరసింహ మార్గదర్శకత్వంలో, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ పి. ధర్మరావు, ఎస్ఐలు సాయిరాం, యం డి ముజ్తబా అలీ మరియు క్రైమ్ స్టాఫ్ కలిసి నిందితుల ఫోన్ నంబర్ల సిడిఆర్ఎస్ సేకరించి, వారి లొకేషన్ ట్రేస్ చేసి గడిచిన 12 న ఉదయం 11:45 గంటలకు ముగ్గురు నిందితుల ను అదుపులోకి తీసుకున్నారు. విచారణ అనంతరం శనివారం నిందితులను న్యాయస్థానం ఎదుట హాజరుపరిచి జ్యుడీషియల్ కస్టడీకి పంపించారు. నిందితుల అరెస్టులు సుల్తాన్ బజార్ డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం. మట్టయ్య పర్యవేక్షణలో జరిగాయని తెలిపారు.

## నేడు పాత నగరంలో మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపు

**● పాత నగరంలో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు....భారీగా పోలీసు బలగాల మోహరింపు..... ● డి.జె.లమీద నిషేధం....బైక్ స్టంట్‌ల వేర్రివేషాలకు అడ్డుకట్ట వేసిన నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్.....**

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గణేష్ నిమజ్జనం కారణంగా మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపును ముస్లీం మత పెద్దలతో ప్రధానంగా నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ చర్చించి, ఊరేగింపును ఓ వారం రోజులపాటు వాయిదా వేసుకోవాలని సూచించగా, అందుకు ముస్లీం మత పెద్దలు తగిన అంగీకారం తెలిపిన విషయం నగరవాసులందరికి తెలిసిందే. అందులో భాగంగా ఆదివారం పాత నగరంతోపాటు నగరంలో భారీ ఊరేగింపును నిర్వహిస్తున్నందున ముందు జాగ్ర త్తగా నగర పోలీసు కమీషనర్ సి.వి. ఆనంద్ పాత నగరంతోపాటు ఇతర ప్రాంతాల్లోకూడ భారీ సంఖ్యలో పోలీసు బలగాలను మోహరించారు. మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపును ప్రశాంత వాతావరణంలో, నిర్వహించి,సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆయన కోరారు. పాత బస్తీనుంచి ప్రారంభం అయ్యే భారీ ఊరేగింపు ప్రశాంత వాతావరణంలో,ఏవరికి ఏలాంటి శబ్ద కాలుష్యం తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యగా అదనపు పోలీసు బలగాలనుకూడ రంగంలోకి దింపినట్లు నగర సి.పి. తెలిపారు. మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపులో టాస్కఫోర్స్,కార్ ఏ.ఆర్.పోలీసులు,ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు, లా అండ్ ఆర్డర్ పోలీస్ అధికార సిబ్బంది,ట్రాఫిక్ పోలీసు,షీ టీమ్,ఎస్.బి.,ఇంటెలిజెన్స్ పోలీసు విభాగాల అధికార,సిబ్బందికూడా బందోబస్తులో పాల్గొంటున్నారు. మొత్తానికి ఈసారి డి.జె.ల వినియోగానికి, బైక్ స్టంట్ రేసింగ్,పోకిరీ వేషాలకు అడ్డుకట్ట వేస్తున్నట్లు, ఏమాత్రం న్యూసెన్స్ సృష్టిస్తే,అట్టి వారిని గుర్తించి,వారిమీద కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్ హెచ్చరించారు. మిలాద్ ఉన్ నబీ పండుగ ఊరేగింపు ప్రశాంత వాతావరణంలో ముగిసేందుకు ముస్లీం మత పెద్దలు, ఆర్గనైజర్లు,ప్రత్యేకంగా విధి నిర్వహణలోనున్న తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలని నగర పోలీస్ కమీషనర్ సి.వి. ఆనంద్,సౌత్ జోన్ డి.సి.పి. స్నేహా మెహ్రా,సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. జి. చంద్రమోహన్,సెంట్రల్ జోన్ డి.సి.పి. శ్రీవల్లీ,ఈస్ట్ జోన్ డి.సి.పి.బి. బాలస్వామి,నార్త్ జోన్ డి.సి.పి. పెరుమల్ రాశ్మిలు విజ్ఞప్తి చేశారు.

## శ్రీ ఉమా నాగలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్‌భాను చిబ్ చిబ్‌ను అల్పాహారానికి ఆహ్వానించిన జక్కిడి ప్రభాకర్‌రెడ్డి**



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎల్బీనగర్‌లోని శ్రీ ఉమానాగలింగేశ్వర స్వామి దేవాలయాన్ని జతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్‌భాను చిబ్ సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారి ప్రత్యేక పూజలకు విచ్చేసిన ఉదయ్‌భాను చిబ్‌తో పాటు రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇన్‌చార్జ్ సయ్యద్ ఖలీద్, రాష్ట్ర కో ఇన్‌చార్జ్ కె.ఆర్ భవ్య, రోష్ని కుశాల్ జైస్వాల్‌లకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్‌రెడ్డి ఆహ్వానం పలికారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కిడి ప్రభాకర్‌రెడ్డి వారిని తమ నివాసంలో అల్పాహారానికి ఆహ్వానించారు.

# ప్రత్యేక పూజలు!!



ముషీరాబాద్ మేజర్ న్యూస్ : ఉత్తరాది మఠం లో ఈ రోజు భాద్రపద మాసం సందర్భంగా పూజలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యురాలు, మహిళా మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షురాలు గీతా మూర్తి వారి కుటుంబ సభ్యులు మరియు స్థానిక భక్త సమాజం సభ్యులు శిల్ప, నీతా, లీల, రోషిణి శర్మ, డాక్టర్ అమూల్య శర్మ ,రాజు కులకర్ణి, విశ్వనాథ్ కులకర్ణి, సుగుణ కులకర్ణి, మాధవి, రిషి, ఇతరులు ఈ పూజల్లో పాల్గొన్నారు. మఠం ఆచార్యులు శ్రీనివాస్ యాదగిర్కర్, వేద పండితులు ఆర్. లక్ష్మణ్ రావు , సచిన్, మొదలగు వారు పూజా కార్యక్రమం లో ఏర్పాట్లు చేశారు

# లోక్ అదాలత్‌లో 22 కేసులు పరిష్కారం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నాంపల్లి కోర్టులో శనివారం జరిగిన జాతీయ లోక్ అదాలత్ లో సుల్తాన్ బజార్ పోలీసు స్టేషన్ నుండి 22 కేసులు పరిష్కరించబడ్డాయని ఇన్స్పెక్టర్ కె నరసింహ పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కేసుల నుంచి బయటపడడం సంతోషకరమన్నారు. కేసుల విషయాల్లో రాజీలే రాజమార్గమని మరోసారి ఇన్స్పెక్టర్ గుర్తు చేశారు.

# బిఆర్‌యస్ కార్యకర్తలకు అండగా ఉంటా : మాగంటి వజ్రనాథ్



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్: కార్యకర్తలకు అండగా ఉన్నానని బి ఆర్ యస్ నాయకులు మాగంటి వజ్రనాథ్ పేర్కొన్నారు. పార్టీ కి సుమారు 15 ఏళ్ల నుంచి నిస్వార్థంగా సేవ చేస్తున్న సీనియర్ నాయకులును, కార్యకర్తలను విస్మరిస్తున్నారని మాగంటి వజ్రనాథ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.. శనివారం యూసుఫ్ గూడ డివిజన్ సీనియర్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు ..ఈ సమావేశం లో ముఖ్యంగా 35 బూత్ లకు సంబందించిన బూత్ ఇంఛార్జీలు హాజరయ్యారు. ఎంతో కాలంగా బి ఆర్ యస్ పార్టీ కి సేవ చేసిన మమ్మల్ని కాదని వేరే వారికి బూత్ లు కేటాయించడం ఆవేదన కలిగించిందని అందుకే ఈ మా ఆవేదన తెలియజేయడానికి ఈ అత్యవసర సమావేశం మాగంటి వజ్రనాథ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని, దివంగత నేత మాగంటి గోపీనాథ్ ఎప్పుడు ఇలాంటి పనులు చేయలేదని ప్రతి కార్యకర్తకు న్యాయం చేసారని తెలిపారు..ఈ సందర్భంగా మాగంటి వజ్రనాథ్ మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా ఉంటానని, ఈ విషయాన్ని అధిష్టానం వద్దకు తీసుకుని వెళ్తానని, ఈ లాంటి కార్యక్రమలు పార్టీ కి మంచిది కాదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రీల్స్ నుండి యువ రచయితగా విశేష ఆదరణపొందుతున్న 'రవి మంత్రి'



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ఇన్‌స్టాగ్రామ్‌లో రీల్స్ చేస్తూ గోదావరి జిల్లాల మాండలికంలో మాట్లాడుతూ సోషల్‌మీడియాలో గత ఐదేళ్ళుగా విశేష ఆదారణ పొందారు రవి మంత్రి (కాకినాడ). ఐర్లాండ్‌లో బిజినెస్ రంగంలో ఐటీ ప్రొఫెషనల్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. గత పదేళ్ళుగా ఐర్లాండ్‌లో ఉంటూ ఇటీవల స్వదేశానికి తిరిగి వచ్చారు రవిమంత్రి. ఫేస్‌బుక్‌లో సరదాగా రాసిన కొన్ని కథాంశాలకు విపరీతమైన లైక్స్‌రావడంతో తొలిప్రేమ నవల 'అమ్మడైరీలో ఒక పేజీ' రాసారు ఈ రచయిత. అతి కొద్దిసమయంలోనే ఈ నవల విశేష ఆదరణ పొందింది. లక్షల కాపీలు అమ్ముడుపోయాయని రచయిత పేర్కొన్నారు!! ఈ నవల చదువుతున్న రీడర్స్ అంతా యూత్ కావడం మరోవిశేషం!! రెండవ నవల 'ధీర సమీరే గంగా తీరే" త్యాగరాయగానసభలో శనివారం విడుదల చేసారు రవిమంత్రి. పెద్ద సంఖ్యలో ఈ రచయిత రీల్స్ అభిమానులు, పుస్తకాన్ని చదువుతున్న రీడర్స్ హాజరయ్యారు. పాఠకులతో రచయిత ముఖాముఖి నిర్వహించారు. రచయిత తల్లి భారతీదేవి,అన్న రాజేష్‌లు ఈ వేడుకలో పాల్గొన్నారు. పుస్తకాన్ని కొన్న రీడర్స్‌కు ప్రతి పుస్తకంలో ఆటోగ్రాఫ్ ఇవ్వడం వినూత్నం!! తెలుగు, తమిళ్, ఇంగ్లీష్ భాషల్లోనూ రచయితకు ప్రావీణ్యం ఉంది. ఐర్లాండ్‌లో ఉంటూ మాతృభూమి, మాతృభాష పై ప్రేమతో ఈ సాహిత్యాన్ని సృజించడం జరుగుతుందని రవి మంత్రి తెలిపారు. యూత్ కూడా తెలుగును బాగా ఆదరిస్తున్నారని, తెలుగు సాహిత్యాన్ని ప్రేమిస్తున్నారని తెలిపారు. యువతే రచయితలుగా మారి పుస్తకాలు రాయడం వల్ల అది యువతకు చేరుతుందని 'అజ్జు' పబ్లిషర్స్ ప్రతినిధి శ్వేత పేర్కొన్నారు.

# 17న వైభోపేతంగా విశ్వకర్మ యజ్ఞమహోత్సవం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : ఈనెల 17న శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవమును వైభోపేతంగా నిర్వహిస్తున్నామని శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కమిటీ సభ్యులు ప్రకటించారు. శనివారం బషీర్బాగ్ దేశోద్ధారక భవనంలో విశ్వకర్మ నేతలు లాలుకోట వెంకటాచారి, కుందారపు గణేష్ చారి, వేములవాడ మదన్మోహన్, సుంకోజు కృష్ణమాచారి, సుంకోజు రమేష్ చారి, కొల్లోజు సువర్ణాచారి, నాగోజు రామాచారి లు మాట్లాడారు. గత 45 ఏళ్లుగా 101 యజ్ఞ కుండలతో నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉప్పల్ బకాయత్ పిల్లర్ నెంబర్ 8 08 వద్ద ఉన్న విశ్వబ్రాహ్మణ ఆత్మ గౌరవ భవన ప్రాంగణంలో యజ్ఞ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర, కేంద్ర స్థాయిలో ఉన్న ప్రముఖులను ఈ మహోత్సవానికి ఆహ్వానించినట్లుగా తెలిపారు. కనుక అందరూ పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యజ్ఞ మహోత్సవ ఆహ్వాన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

# కోట నీలిమకు ఈసీ నోటీసులు ఇవ్వడాన్ని ఖండించిన టీపీసీసీ అధ్యక్షుడు




అమీర్ పేట,మేజర్ న్యూస్:సీనియర్ నాయకురాలు కోట నీలిమకు ఎన్నికల సంఘం నోటీసులు జారీ చేయడాన్ని టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. ఈ విషయమై నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ బీజేపీ నాయకులు చేసిన వ్యాఖ్యల తర్వాతే ఎన్నికల సంఘం కాంగ్రెస్ నాయకులకు నోటీసులు ఇవ్వడం వెనుక ఉన్న ఉద్దేశంపై అనుమానాలు వ్యక్తం చేశారు. 2017లో కోట నీలిమ ఓటరు ఐడీ చిరునామా మార్పు కోసం ఫామ్-6 ద్వారా దరఖాస్తు చేసుకున్నారన్నారు. కానీ ఎనిమిదేళ్లుగా ఈ ప్రక్రియను పూర్తి చేయకుండా బీజేపీ నేతల ప్రసంగం తర్వాత నోటీసులు ఇవ్వడం ఎన్నికల సంఘం నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని ఆరోపించారు. ఈసీ నిర్లక్ష్యానికి కాంగ్రెస్ నాయకులను బాధ్యులను చేయడం సరికాదని ఆయన అన్నారు. కోట నీలిమ వ్యక్తిగత సమాచారాన్ని సోషల్ మీడియాలో నేరుగా పబ్లిష్ చేయడంపైనా ఆయన అభ్యంతరం తెలిపారు. నోటీసులను వ్యక్తిగతంగా,ఈమెయిల్ ద్వారా పంపాల్సింది పోయి, ఇలా బహిరంగంగా పోస్ట్ చేయడం ఎన్నికల సంఘం పారదర్శకతను ప్రశ్నిస్తోందని అభ్యంతరం వెలిబుచ్చారు. బీహార్ ఓటు చోరీ అంశాన్ని రాహుల్ గాంధీ బయటపెట్టినందుకే బీజేపీతో కుమ్మక్కై ఈసీ ఈ డ్రామా ఆడుతోందని అనుమానం వ్యక్తం చేశారు. ఈ విషయంలో న్యాయ పోరాటం చేస్తామని ప్రకటించారు.

# సంకీర్తన సుధావాహిని!!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ : ' సంకీర్తన సుధావాహిని ' భక్తిసంగీత విభావరి త్యాగరాయగానసభలో జరిగింది. చుండూరు సుజాత,సాయిరాం దంపతులు ఈ వేడుకను నిర్వహించారు. సూర్యచంద్ర నాగేశ్వరరావు, సుజాత కుమారి, లక్ష్మీశాంతి పాల్గొన్నారు. డా.పిల్లుట్ల లక్ష్మీకాంత శర్మ, డా.శ్రీనాథరావు భక్తసంగీతంలోపాల్గొన్నవారికి ఆశీస్సులు అందించారు. సత్యదేవ్ , నవీన్ వాద్యసహకారాన్ని అందించారు.

## శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్‌లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే



జూబ్లీహిల్స్, మేజర్ న్యూస్ : జూబ్లీహిల్స్ పరిధిలోని శ్రీ సాయి సరస్వతి విద్యానికేతన్ లో గ్రాండ్ పేరెంట్స్ డే ని ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ చిన్నారులు , వారి తాతయ్య నాయనమ్మ , అమ్మమ్మలు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. చిన్నారులు తమ చిట్టి పొట్టి మాటల్లో గ్రాండ్ పేరెంట్స్ గురించి తెలియజేశారు. అంతేకాకుండా చిన్నారుల మాటలతో, నాట్యంతో , పాటలతో అందరినీ పరవశింపజేశారు. ఈ వేడుకల్లో పాల్గొన్న పాఠశాల చైర్మన్ శిరీష శంకర్ కుటుంబానికి వెన్నెముక గ్రాండ్ పేరెంట్స్ అని , మన పట్ల వారి కృషి మరువలేనిదని సందేశాన్ని ఇచ్చారు. చిన్న వయసు నుండే చిన్నారులకు తాతయ్య, నాయనమ్మ , అమ్మమ్మ ల విలువను, ప్రాముఖ్యతను తెలియజేయడానికి ఇంత గొప్ప కార్యక్రమాన్ని పాఠశాల లో నిర్వహించినందుకు చిన్నారుల తల్లిదండ్రులు మరియు తాతయ్య నాయనమ్మ, అమ్మమ్మలు హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కెన్‌స్టార్ కొత్త తరం 5-స్టార్ వాటర్ హీటర్లు విడుదల




ఖైరతాబాద్ మేజర్ న్యూస్ : గృహోపకరణాల ప్రముఖ సంస్థ కెన్‌స్టార్ తన కొత్త తరం 5-స్టార్ బీఈఈ రేటింగ్ పొందిన వాటర్ హీటర్ల శ్రేణిని ఆవిష్కరించింది. ఈ హీటర్లు 20 శాతం ఎక్కువ వేడి నీరు, 40 శాతం ఎక్కువ ఆయుష్షు, అలాగే 10 శాతం మెరుగైన హీట్ రిటెన్షన్ అందిస్తాయని కంపెనీ ప్రకటించింది. స్విర్ల్ హీట్ టెక్నాలజీ, జర్మన్ బ్లూ సఫైర్ కోటింగ్, హై-డెన్సిటీ పీయూఎఫ్ ఇన్సులేషన్‌తో రూపొందించిన ఈ ఉత్పత్తులు ఆధునిక భారతీయ గృహ అవసరాలకు సరిపోయేలా రూపకల్పన చేయబడ్డాయి. 8-బార్ ప్రెజర్ కంపాటిబిలిటీ, 7-లెవెల్ సేఫ్టీ షీల్డ్, 7 సంవత్సరాల ట్యాంక్ వారంటీ వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. "బాత్ బన్ జాయే" ప్రచారాన్ని ప్రారంభించిన సందర్భంగా కెన్‌స్టార్ సీఈఓ సునిల్ జైన్ మాట్లాడుతూ "హీట్స్ ఫాస్ట్, మేక్స్ ఇట్ లాస్ట్ అనే మా బ్రాండ్ ప్రామిస్, వినియోగదారుల వేగం, సామర్థ్యం, భద్రతలపై ఉన్న ప్రధాన అవసరాలకు సమాధానం ఇస్తుంది" అని తెలిపారు. 3 లీటర్ల నుండి 100 లీటర్ల వరకు విభిన్న సామర్థ్యాలలో లభించే ఈ కొత్త శ్రేణిలో స్టోరేజ్, ఇన్‌స్టంట్, ట్యాంక్‌లెస్, గ్యాస్ హీటర్లు, అలాగే ఇమర్షన్ రాడ్లు ఉన్నాయి. అదనంగా, వుడ్ ఫినిష్‌తో రూపొందిన ప్రీమియం ఆర్ట్ సిరీస్ మరియు నాలుగు రంగుల్లో లభించే ఒరిస్ సిరీస్ కూడా వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చారు.

# వడ్డెరల అభ్యున్నతికి పాటు పడదాం

### అఖిల భారత వడ్డెర వడ్డెర సంక్షేమ సేవా సంఘం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : వడ్డెర సామాజిక వర్గం ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించుకుంటూ అభ్యున్నతికి పాటుపడదామని అఖిలభారతం వడ్డెర వడ్డే సంక్షేమ సేవా సంఘం జాతీయ అధ్యక్షులు వేముల లక్ష్మణ్ పిలుపునిచ్చారు. వడ్డెర సంఘాన్ని బలోపేతం చేసేందుకు కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు ఆయన ప్రకటించారు. జాతీయ ప్రధాన కార్యదర్శి గా గుంజా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా అశోక్, జాతీయ సంయుక్త కార్యదర్శిగా మొక్కల శేఖర్, యువజన అధ్యక్షుడిగా డాక్టర్ వేముల లోకేష్, యువజన కార్యదర్శిగా డాక్టర్ వేముల శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శిగా వేముల మధుసూదన్ లను నియమించినట్లు తెలిపారు. జాతీయ స్థాయిలో ఉన్న వడ్డెరలను ఐక్యం చేసి సామాజిక వర్గం సమస్యలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకుంటామని అన్నారు. పేదరికంలో మగ్గుతున్న వడ్డెరలను సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల ద్వారా అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి చేసేందుకు కార్యవర్గం శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు.

# ఎంఎంటీఎస్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం పనులకు రూ 5 లక్షలు కేటాయిస్తా

## ఎంపీ ఈటల రాజేందర్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆనంద్ బాగ్ లో ఎంఎం టీఎస్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం పనులకు 5 లక్షలు రూపాయలను కేటాయిస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నా రు. శనివారం మల్కాజిగిరి డివిజన్ కార్పొ రేటర్ శ్రవణ్ ఆధ్వర్యంలో ఆనంద్ బాగ్ రైల్వే స్టేషన్ సాధన సమితి సభ్యులు, ఎంపీని కలిశారు. ఆనంద్ బాగ్ లో రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేయాలని వారు కోరారు. మల్కాజిగిరి ఎంపీ చొరవ, ప్రత్యేక శ్రద్ధతో పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఆర్ యుబీ, ఆర్ ఓబీ పనులు 100 శాతం కేంద్ర ప్రభుత్వ నిధులతో



ముందుకు తీసుకెళుతు న్నందుకు ఈ సందర్భంగా వారు, ధన్యవా దాలు తెలియచేశారు. దీనికి స్పందించిన ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ఆనంద్ బాగ్ లో ఎంఎం టీఎస్ రైల్వే స్టేషన్ ప్లాట్ ఫారం పనులకు ప్రస్తుతం రూ 5 లక్షల ను కేటాయిస్తానని, రానున్న రోజుల్లో అద నంగా మరింత సహాయం చేస్తానని హామీని చ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్ ఆర్ యుసీసీ సభ్యులు నూర్, శాస్త్రీ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యం శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నిరుపేదలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కూకట్ పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవన్ కృష్ణారావు అన్నారు. శనివారం బాలాజీ నగర్ డివిజన్ చిత్తారమ్మ టెంపుల్ వద్ద సికింద్రాబాద్ లైన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన మెగా హెల్త్ క్యాంపుకు మాధవరం కృష్ణారావు హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల వైద్య సమస్యలకు పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని ఆయన అన్నారు ..ఎంతో మంది నిరుపేదలు క్యాన్సర్, గుండె, రక్త పరీక్షలు మొదలగు వంటి వైద్య పరీక్షల నిమిత్తం ఈ శిబిరాన్ని వినియోగించుకోవడం ఇంత పెద్ద స్థాయిలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించడంపై లైన్స్ క్లబ్ సభ్యులను మాధవరం కృష్ణారావు అభినందించడం జరిగింది... ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పగడాల శిరీష బాబురావు.. మాజీ కార్పొరేటర్ బాబురావు.. లైన్స్ క్లబ్ మెంబర్లు గంప నాగేశ్వరరావు, చంద్రశేఖర్ ,చంద్రమోహన్, రమేష్.. బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షుడు ప్రభాకర్, మూసపేట్ డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, నాయకులు జిల్లా గోపాల్, పంచశీల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# అజ్ఞానాన్ని తొలగించి సన్మార్గం చూపించే దైవం గురువు : ఎమ్మెల్యే వివేకానంద

జీడిమెట్ల మేజర్ న్యూస్ : విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి సన్మార్గం చూపించే దైవం గురువు అని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. శనివారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కొంపల్లి మున్సిపాలిటీ పరిధి సెయింట్ ఆంథోనీస్ జూనియర్ కళాశాల నందు కుత్బుల్లాపూర్ మండల్ రికగ్నిస్డ్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (క్యుఎమ్ఆర్ఎస్ఎంఎ) ఆధ్వర్యంలో సీనియర్ కరెస్పాండెంట్స్ అవార్డ్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభోత్సవంగావించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమాజంలో బాలికల విద్యా ప్రాముఖ్యతతో పాటు పలు అంశాలపై చిన్నారులు చేసిన నాటకాలు, నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ విద్యార్థుల్లోని అజ్ఞానాన్ని తొలగించి సన్మార్గం చూపించే దైవం గురువు అని అన్నారు. గురువులను సత్కరించుకోవడం మనందరి బాధ్యత అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కరెస్పాండెంట్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా సత్కరించారు. ఈ



కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంఈవో రమేష్, క్యుఎమ్ఆర్ఎస్ఎంఎ అధ్యక్షులు శివయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్.మల్లేశం, ప్రెసిడెంట్ మహేష్ కుమార్, ప్రధాన కార్యదర్శి రవి కుమార్, కోశాధికారి గోవర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు అల్తాఫ్ హుస్సేన్, మాజీ వైస్ ప్రెసిడెంట్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో ట్రంక్ లైన్ పనులు ప్రారంభం

## ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, మేజర్ న్యూస్ ప్రతినిధి: అతి త్వరలో నే ట్రంక్ లైన్ పనులు ప్రారంభం అవుతున్నాయని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం నాగోల్ డివిజన్ పరిధిలోని ఆప్కో కాలనీ వాసుల వినతి మేరకు పర్యటించారు. గతంలో ఈ కాలనీ లో విజయదుర్గ ఎంక్లేవ్ గేటెడ్ కమ్యూనిటిగా ఏర్పడింది. కాలనీవాసులు తమ ఇండ్లలోకి క్రిమికీటకలు వస్తున్నాయని ఆప్కో కాలనీ దగ్గర గోడ కట్టడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఈ గోడ వల్ల చుట్టుప్రక్కల కాలనీ వాసులు సరైన రహదారి లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.ఆ గోడ కులగొట్టి దాదాపు చుట్టుపక్కల 10 కాలనీవాసులకు ఉపశమనం కలిగించాలని కోరారు. అలాగే రోడ్డు గుండా ట్రంక్ లైన్ కూడా మంజూరు కావడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, ట్రంక్ లైన్ మీద వున్న ఇంద్రప్రస్త కాలనీ నుంచి రావడం జరుగుతుంది. ట్రంక్ లైన్ మూసి వరకు పోవడం జరుగుతుందని తెలిపారు.అలాగే దారికి అడ్డుగా ఉన్న గోడ కూడా తీసివేయడం జరుగుతుంది అని కాలనీవాసులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీనియర్ భారస పార్టీ నాయకులు ఆనంతుల రాజారెడ్డి, డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి,కటేపాక రవి,ఆప్కో కాలనీ అధ్యక్షులు అరవింద్ రెడ్డి ,అంకారాజు,వెంకట్,చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# వామ్మో కుక్కలు



హయత్ నగర్, మేజర్ న్యూస్ః హయత్ నగర్ డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్ కాలనీలో చిన్నపిల్లలపై పిచ్చికుక్కలు దాడి చేసిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. కాలనీలోని రోడ్ నెంబర్ 6/%ూ% చిన్న పిల్లలపై పిచ్చికుక్కల దాడి చేశాయి. ఈ కాలనీలో కుక్కడల బెడద ఎక్కువగా ఉందని అధికారులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## ది క్లోజెట్ స్టోరీస్ ఎగ్జిబిషన్‌ను

# ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద్



కొంపల్లి మేజర్ న్యూస్ : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని "హైందవ నిమంత్రణ్" లో ఏర్పాటు చేసిన "ది క్లోజెట్ స్టోరీస్" ఎగ్జిబిషన్ ను శనివారం బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఆలోచనలకు, సరికొత్త అవకాశాలకు వేదిక ఎగ్జిబిషన్ అని, ఇలాంటి ఎగ్జిబిషన్ ల ఏర్పాటు ద్వారా నూతన ఉత్పత్తులను ప్రదర్శించవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, పాక్స్ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ తెల్లా కృష్ణవేణి వినోద్, పూజారి వసంత లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గౌతంనగర్‌లో..

# బీఆర్ఎస్‌లో యువకులు చేరిక



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు చెందిన కార్యకర్తలు శనివారం రాత్రి బీఆర్ఎస్ పార్టీలో చేరారు.గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో వారి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖ ర్ రెడ్డి, వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో మధుకర్ రెడ్డి (బిజె పి), నాగరాజు (కాంగ్రెస్), రాంప్రసాద్, అజయ్ కాంత్ రెడ్డి, మహేష్ యాదవ్(కాంగ్రెస్), అనిల్(కాంగ్రెస్), సుమన్, వికాస్, అఖిలేష్, భగత్, రవి, సన్నీ కుమార్, దినేష్ కుమార్, రంజన్, బిబిన్, సుధాం(బిజెపి) మల్లయ్య, వీరరాజు (కాంగ్రెస్), పెద్దిరాజు(కాంగ్రెస్), సత్తిబాబు (కాంగ్రెస్), వంశీ, మనోజ్, మనోహర్, బబ్లు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి, ప్రజాహితం కోసం పనిచేస్తుం.దన్నారు. యువత భాగస్వామ్యం తో పార్టీ మరింత బలపడుతుందని తెలిపా రు. నేడు పార్టీలో చేరిన యువ నాయకులు గౌతమ్ నగర్ లో ప్రజలకు సేవ చేయడానికి అంకి తభావంతో ముందుకు వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ ఏకే మురుగేష్, ఇతర పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



# సవాళ్లను ఎదుర్కొనేందుకు భారత బీమా రంగ సంస్థలు సన్నద్ధం కావాలి

**మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బీమా సంస్థలు విధానాలు, సేవలను రూపొందించుకోవాలి**

**ఐఐఆర్ఎం స్నాతకోత్సవంలో ఆర్ బి ఐ డిప్యూటీ గవర్నర్ ఎం.రాజేశ్వరరావు**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్: భారత ఆర్థికాభివృద్ధిలో బీమా రంగం ప్రముఖ పాత్ర పోషిస్తున్నదని, భవిష్యత్ సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు భారత బీమా రంగం, సంస్థలు సన్నద్ధం కావాలని భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్ బి ఐ ) డిప్యూటీ గవర్నర్ ఎం.రాజేశ్వరరావు అన్నారు. ప్రపంచవ్యాప్తంగా, దేశంలో వస్తున్న వాతావరణ, భౌగోళిక, సామాజిక, ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా బీమా సంస్థలు విధానాలు, పద్ధతులు, సేవలను రూపొందించుకోవాలని ఆయన సూచించారు. గచ్చిబౌలిలో శనివారం జరిగిన ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్సురెన్స్, రిస్క్ మేనేజ్ (ఐ ఐ ఆర్ ఎం) స్నాతకోత్సవానికి ఎం.రాజేశ్వర రావు ముఖ్య అతిధిగా హాజరై స్నాతకోపన్యాసం చేశారు. ఐ ఐ ఆర్ ఎం లో 2023 , 25 విద్యా సంవత్సరంలో పిజిడిఎం విద్యాభ్యాసం పూర్తిచేసిన విద్యార్థులకు రాజేశ్వరరావు పట్టాలను ప్రదానం చేశారు. సభకు అతిధులుగా భారత ఇన్సురెన్స్ రెగ్యులేటరీ, డెవలప్ అధారిటీ (ఐ ఆర్ డి ఎ ఐ ) సభ్యులు రజయ్ కుమార్ సిన్హా, పి.కె.అరోరా, సత్యజిత్ త్రిపాఠి, ఐఐటి సి ఈ ఓ వెంకట్ చెంగవల్లి, ఎస్ బి ఐ లైఫ్ ఇన్సురెన్స్ చీఫ్ అభిషేక్ ముజుందార్ హాజరయ్యారు. ఈ సభలో రాజేశ్వర రావు ప్రసంగిస్తూ ఆర్థిక రంగాన్ని ముందుకు తీసుకెళ్ళడానికి స్థిరమైన ఆర్థికం, ప్రభావవంతమైన రిస్క్ మేనేజ్ నాయకత్వం అవసరన్నారు. ఐక్యరాజ్య సమితి 2020 23 నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు 1.1 డిగ్రీల సెల్సియస్ పెరిగిందని, ఈ వాతావరణ అసమానతలను నియంత్రించనట్లయితే ప్రపంచవ్యాప్తంగా 4 శాతం జిడిపిని నష్టపోయే ప్రమాదం ఉందని, దీని ప్రభావం అన్ని రంగాలపై పడుతుందని, ముఖ్యంగా బీమా రంగంలో పై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ వాతావరణ, సామాజిక భౌగోళికమైన మార్పులు బీమా రంగంలో గణనీయమైన డిమాండ్ పెంచుతుందని, ఇందుకు అనుగుణంగా బీమా రంగం తన సేవలను రూపొందించాలని సూచించారు. ప్రస్తుతం 2023, 24 ఆర్థిక సంవత్సరం లెక్కల ప్రకారం దేశంలో బీమా రంగం విస్తరణ తక్కువగా ఉందని ప్రపంచవ్యాప్తంగా బీమా ప్రీమియం సగటు 7 శాతం కాగా భారతదేశంలో అది 3 శాతంగా ఉందని తెలిపారు. అయితే ఆర్థిక నిపుణుల అంచనాల ప్రకారం భవిష్యత్తులో భారత దేశంలో ఆర్థిక రంగం కంటే ఎక్కువగా బీమా రంగం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. 2024 , 028 మధ్యకాలంలో దేశంలో బీమా రంగం వృద్ధి 11 శాతం ఉంటుందని భారత బీమా రంగం అంచనా వేసిందని, అందులో భాగంగా 2024 , 25 ఆర్థిక సంవత్సరంలో బీమా ప్రీమియం రూ.11.2 లక్షల కోట్లతో ఏడు శాతానికి పెరిగిందని అంచనా వేసిందని ఆయన వెల్లడించారు. రానున్న కాలంలో భారతదేశ బీమా రంగం ప్రపంచంలోని ఆర్థికంగా అభివృద్ధి చెందిన అనేక దేశాల బీమా రంగాల కంటే గణనీయంగా వృద్ధి చెందుతుందన్నారు. ఐ ఆర్ డి ఎ ఐ సభ్యులు రజయ్ కుమార్ సిన్హా మాట్లాడుతూ.. బీమా, ఆర్థిక సేవల రంగంలో అభివృద్ధి చెందుతున్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని, గ్రాడ్యుయేట్లు వారి వృత్తిపరమైన ప్రయాణాలలో ఆవిష్కరణ, అనుకూలతను ఎప్పటికప్పుడు స్వీకరించాలని సూచించారు. సమాజంలో, తాము ఎంచుకున్న రంగంలో వస్తున్న మార్పులను నిరంతరం అధ్యయనం చేసిన వారే మనుగడ సాధిస్తారని, లేనట్లయితే వెనుకబడిపోతారని పేర్కొన్నారు. తొలుత ఐ ఐ ఆర్ ఎం డైరెక్టర్ అరవింద్ కుమార్ స్వాగతోపన్యాసం చేస్తూ బీమా, రిస్క్ మేనేజ్ అనుబంధ ఆర్థిక సేవలలో ఆవిష్కరణ, నైతిక నాయకత్వాన్ని నడిపించే నిపుణులను పెంపొందించడంలో సంస్థ నిబద్ధతను పునరుద్ఘాటించారు. సభకు ఐ ఐ ఆర్ ఎం ప్రిన్సిపల్ డాక్టర్ వి.వి.కె.మోహన్ వంతన సమర్పణ చేశారు.

## హైదరాబాద్ హిసార్ ఎక్స్ ప్రెస్ రైలుకు మల్కాజిగిరిలో ఘన స్వాగతం

**జెడ్ఆర్ యుసిసి మెంబర్ నూర్‌కు సన్మానం**







మల్కాజిగిరి, మేజర్ న్యూస్: హైదరాబాద్ -హిసార్ ఎక్స్ ప్రెస్ రైలుకు మల్కాజిగిరి లో రైల్వే ప్రయాణికులు ఘన స్వాగతం పలికా రు. దూర ప్రాంతాల నుండి వచ్చే రైళ్లను మల్కాజ్గిరి స్టేషన్ లో ఒక నిమిషం పాటు నిలపాలని ఇటీవల జరిగిన రైల్వే సమావేశం లో జెడ్ ఆర్ యుసిసి మెంబర్ నూర్, రైల్వే అధికారులను కోరారు. దీనికి స్పందించిన రైల్వే అధికారులు, మల్కాజిగిరి స్టేషన్ లో 8 ఎక్స్ ప్రెస్ రైళ్లను నిలిపేలా చర్యలు తీసుకు న్నారు. ఇందులో భాగంగానే హైదరాబాద్ నుంచి హర్యానా వెళ్ళే హిసార్ ఎక్స్ ప్రెస్ రైలు మల్కాజిగిరి రైల్వే స్టేషన్ లో హాల్ట్ ఇచ్చారు. ఇందుకు మల్కాజిగిరి వాసులు , రైల్వే ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తూ సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ, పిసిఓ ఎం కే పద్మజ, సంతోష్ కుమార్ వర్మ డి ఆర్ ఎం, హైదరాబాద్ , డాక్టర్ ఆర్ గోపాలకృష్ణన్ సికింద్రాబాద్, డి ఆర్ఎంలకు ట్రావెల్లర్స్ అసోసియేషన్ తరుపున కృతజ్ఞతలు తెలి పారు. ఈ సందర్భంగా జెడ్ ఆర్ యుసిసి మెంబర్ నూర్ ను, శాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో మల్కాజిగిరి రైల్వేస్టేషన్ మేనేజర్ శ్రీనివాస రావు, రైల్వే సిబ్బంది ప్రయాణికుల సంఘం ప్రతినిధులు ఏ వి స్వామి, పి.భర ద్వాజ్, హసీనా, వై.శంకర్ రావు, వెంకటేష్ ఆచారి, నోరి. సత్యమూర్తి, సోమయ్య, బ్రహ్మ య్య,రాజు, రామకృష్ణ, జగదీశ్వర్ తదితరు లు పాల్గొన్నారు

# ఒకటి రెండు నెలల్లో కృత్రిమ మేధ ఇన్నోవేషన్ హబ్: పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**- బీఎన్ఐ అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో ప్రారంభం - 200 పైగా ఎంఎస్ఎంఈల ఉత్పత్తులు, సేవలు ప్రదర్శన - దేశ, విదేశాల నుంచి సందర్శకుల ఆగమనం - రెండు రోజులలో ఇరవై వేల మంది వచ్చే అవకాశం**



హైదరాబాద్, సెప్టెంబర్ 13, 2025: ఒకట్రెండు నెలల్లో కృత్రిమ మేధ ఇన్నోవేషన్ హబ్ అనే పెద్ద ప్లాట్‌ఫారాన్ని ఏర్పాటు చేసే ప్రక్రియలో ఉన్నామని పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఇది ఎంఎస్ఎంఈలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ప్రపంచంలో అతిపెద్ద వ్యాపార నెట్వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ అయిన బిజినెస్ నెట్వర్క్ ఇంటర్నేషనల్ (బీఎన్ఐ) ఆధ్వర్యంలో శంషాబాద్ ఎస్ఎస్ కన్వెన్షన్‌లో 'బీఎన్ఐ వాంటేజ్ గోనాట్ 2025' పేరుతో ఏర్పాటు చేసిన ఎంఎస్ఎంఈ ఎక్స్‌పోను మంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. ఇది తెలుగు రాష్ట్రాల్లో అతిపెద్ద ఎంఎస్ఎంఈ ఎక్స్‌పో, సెమినార్ అనవచ్చు. ఈ కార్యక్రమాన్ని బీఎన్ఐ హైదరాబాద్ నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద సంస్థలతో పోటీపడేందుకు ఎంఎస్ఎంఈలకు సమానమైన వేదికను కల్పించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఒక యువ రాష్ట్రంగా దేశంలో తొలి ఎంఎస్ఎంఈ పాలసీ రూపొందించిందన్నారు. ఇది సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల పట్ల మా ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతకు నిదర్శనమన్నారు. దేశంలో పెద్ద సంఖ్యలో ప్రజలకు ఉపాధి కల్పించేది, వేతనాలు అందించేది ఇవేనన్నారు. ఈ పరిశ్రమలకు సాంకేతికత ఎంతో అవసరమన్నారు. అయితే, అది తరచూ అందుబాటులో ఉండదన్నారు. అందుకే, ఏఐ గ్లోబల్ కన్వెన్షన్ నిర్వహించినప్పుడు ఎంఎస్ఎంఈలు తమ కార్యకలాపాల్లో కృత్రిమ మేధను అనుసంధానించేందుకు ప్రత్యేకంగా ప్రాధాన్యం ఇచ్చామన్నారు.బీఎన్ఐ వంటి నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫారమ్‌లు వ్యాపారవేత్తలకు ఎంతో సహాయపడుతున్నాయని చెప్పారు. ప్రభుత్వం అవకాశాలు, వేదికలు అందిస్తే సరిపోదన్నారు. వ్యాపారవేత్తలు కూడా నెట్‌వర్క్‌ను పెంచుకుని ముందుకు సాగాలన్నారు. రెండు డ్రైపోర్టులను ఏర్పాటు చేయనున్నామని చెప్పారు. ఒకటి పశ్చిమ దిశగా ముంబై వైపు, మరొకటి దక్షిణ దిశగా విజయవాడ వైపు అన్నారు. ఇవి ఉత్పత్తిదారులకు, తయారీదారులకు ఎగుమతులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌తో మంచి అనుసంధానం కలిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తద్వారా ఎగుమతులకు మెరుగైన కనెక్టివిటీ లభిస్తుందన్నారు. ఎంఎస్ఎంఈలు ఎదగాలంటే నూతన ఆవిష్కరణల్లోనూ సాంకేతికతలోనూ పెట్టుబడి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అప్పుడే పోటీలో ముందుకు వెళ్లగలరన్నారు. ఈ సందర్భంగా బీఎన్ఐ హైదరాబాద్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజనా షా మాట్లాడుతూ ఇది కేవలం ఒక ఎక్స్‌పో మాత్రమే కాదన్నారు. ఇది సహకారాలకు జన్మనిచ్చే, ఆలోచనలకు రెక్కలు విప్పే ఎకోసిస్టం అన్నారు. ఈ వేదిక వందలవేల ఎంఎస్ఎంఈలు తమ సామర్థ్యాలను ప్రదర్శించడానికి, తమ పరిధిని విస్తరించడానికి సహాయపడిందని తెలిపారు. గోనాట్ 2025లో ఈ లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లనున్నామని చెప్పారు. సరైన అవకాశాలతో, పెద్ద కలలతో గ్లోబల్ స్టేజ్‌లో నిలబడే అవకాశాన్ని అందించడం మా లక్ష్యమన్నారు. మంత్రి శ్రీధర్ బాబు ఎంఎస్ఎంఈ భవిష్యత్తు, దేశ నిర్మాణంలో వాటి పాత్ర, ఈ రంగాన్ని బలపరచేందుకు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై డైనమిక్ ఫైర్‌సైడ్ చాట్లో పాల్గొన్నారు. ప్రముఖులు లీడ్ ఆర్ బ్లీడ్ పుస్తక రచయిత, క్వాంటమ్ లీప్ లెర్నింగ్ సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు రాజీవ్ తల్రేజా, జూహెూ కార్పొరేషన్ ఇంజినీరింగ్, బిజినెస్ సొల్యూషన్స్ డైరెక్టర్, జూహెూ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ అధ్యక్షుడు రాజేంద్రన్ దండపాని, జెట్ సెట్‌గో ఏవియేషన్ సహ వ్యవస్థాపకురాలు, సీఈఓ కనికా తెక్రివాల్ తమ అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో బేకింగ్, ఫొటోగ్రఫీ, ఫ్యాషన్ డిజైన్, ఇంటీరియర్ స్టైలింగ్, అడ్వర్టైజింగ్, ఫుడ్ ఇన్నోవేషన్ వంటి విభాగాల్లో చాప్టర్ కాంటెస్టులు, వ్యక్తిగత పోటీలు సృజనాత్మకతతో సందడిగా సాగాయి. 121 కాన్‌క్లేవ్ పారిశ్రామికవేత్తలకు తమ ఆలోచనలను పంచుకోవడానికి, అవకాశాలను అన్వేషించడానికి ఒక ప్రీమియం వేదికగా నిలిచింది. మొదటి రోజు అజీమ్ బనాత్వాలా స్టాండ్-అప్ కామెడీ ఆకట్టుకుంది. ఉత్తమ ప్రతిభావంతులకు అవార్డ్స్ అందించారు. రెండో రోజు డీజే పరోమా సంగీతంతో గ్రాండ్ ఫినాలే గాలా జరగనుంది. అనంతరం బీఎన్ఐ మూల సిద్ధాంతమైన 'గివర్స్ గెయిన్' ప్రతిబింబించేలా అవార్డులు అందజేయనున్నారు.రెండు రోజులు జరిగే ఈ ఈవెంట్ పారిశ్రామికవేత్తలు, పరిశ్రమ నాయకులు, వ్యాపార దృక్పథం కలిగిన వ్యక్తులను ఒకే వేదికపై చేర్చింది. ఇప్పుడు ఐదో ఎడిషన్‌లోకి ప్రవేశించింది. హైదరాబాద్‌లో బీఎన్ఐ 13 ఏళ్ల సేవా ప్రయాణాన్ని సూచిస్తోంది. ఈ గోనాట్ 2025కు భారత్, మధ్యప్రాచ్య దేశాలు, పొరుగు దేశాల నుంచి ఇరవై వేలకు పైగా సందర్శకులు రానున్నారు. 200 పైగా ఎంఎస్ఎంఈలు తమ విభిన్న ఉత్పత్తులు, సేవలను ప్రదర్శిస్తూ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా తీర్చిదిద్దుతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద బీఎన్ఐ రీజియన్గా నిలిచిన బీఎన్ఐ హైదరాబాద్, 400 పైగా పరిశ్రమల్లో 4,000 పైగా వ్యాపార యజమానులను కలిగి ఉండడం ద్వారా తన విశిష్టమైన స్థానాన్ని కలిగి ఉంది.బీఎన్ఐ వంటేజ్ గోనాట్ 2025కి శ్రీ ఆదిత్య వాంటేజ్ రీగల్ రెసిడెన్సెస్ టైటిల్ స్పాన్సర్ గా వ్యవహరించనున్నారు. ఈ కార్యక్రమానికి కో-స్పాన్సర్లు



ఓపీపీఈఐఎన్, పోకర్ణా లిమిటెడ్, లియో పాకర్స్ %ఆ% మూవర్స్ ప్రైవేట్ లిమిటెడ్ గోల్డ్ స్పాన్సర్ గా ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఎన్ఐ హైదరాబాద్ ఏరియా డైరెక్టర్ టీ సతీష్ కుమార్, శ్రీ ఆదిత్య కెడియా రియల్టర్స్ ఎల్ఎల్పీ విష్ణు కుమార్ కెడియా, ఓపీపీఈఐఎన్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ అల్లూరి శ్రీనివాస్ రాజు, క్వాంట్రా క్వార్ట్జ్ చైర్మన్ %ఆ% మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ చంద్ర జైన్, లియో పాకర్స్ %ఆ% మూవర్స్ ప్రైవేట్ లిమిటెడ్ శ్రద్ధా షా తదితరులు పాల్గొన్నారు. **బీఎన్ఐ గురించి....** బీఎన్ఐ అనేది నాలుగు దశాబ్దాల పురాతన, ప్రపంచంలో అతి పెద్ద వ్యాపార నెట్‌వర్కింగ్, వ్యాపార రిఫరల్ సంస్థ. 76 దేశాల్లో 3.45 లక్షల సభ్యులతో ఉంది. కేవలం గత 12 నెలల్లోనే సభ్యుల మధ్య 17.2 మిలియన్ రిఫరల్స్ ఉత్పత్తి అయ్యాయి. గివర్స్ గెయిన్ బీఎన్ఐ ప్రధాన ఉద్దేశం. ఇది సభ్యులకు నెట్‌వర్క్ చేయడం, సహకారం, జ్ఞానాన్ని పంచుకోవడం, ముఖ్యంగా వ్యాపార రిఫరల్స్ పొందే అవకాశాన్ని అందిస్తుంది. బీఎన్ఐ భారతదేశంలో 19 ఏళ్ల చరిత్ర కలిగి ఉంది. దేశంలోని 131 నగరాల్లో 68,904 సభ్యులు ఉన్నారు. బీఎన్ఐ హైదరాబాద్ 12 ఏళ్ల క్రితం ప్రారంభమైంది. 4500 పైగా సభ్యులతో ప్రపంచంలో అతి పెద్ద రీజియన్ గా గిన్నెస్ వరల్డ్ రికార్డు ఉంది.



# కేర్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 9వ అంతర్జాతీయ రైనోప్లాస్టీ ఫేషియల్ ప్లాస్టిక్ సర్జరీ వర్క్‌షాప్

## ఇండియన్ ఫేషియల్ ప్లాస్టిక్ సర్జరీ సమ్మిట్ ప్రారంభం




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్, ఫేషియల్ రీకన్‌స్ట్రక్టివ్ కాస్మెటిక్ సర్జరీ ఇండియా ట్రస్ట్ తో కలిసి, 9వ అంతర్జాతీయ రైనోప్లాస్టీ, ఫేషియల్ ప్లాస్టిక్ సర్జరీ వర్క్‌షాప్, ఇండియన్ ఫేషియల్ ప్లాస్టిక్ సర్జరీ సమ్మిట్%-%2025ను శనివారం హైదరాబాద్ తాజ్ డెక్కన్‌లో ప్రారంభించింది.ఈ ప్రతిష్ఠాత్మక రెండు రోజుల వర్క్‌షాప్‌ను క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కేర్ హాస్పిటల్స్ గ్రూప్ చీఫ్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ డాక్టర్ నిఖిల్ మాథుర్, ఫేషియల్ ప్లాస్టిక్, కోక్లియర్ ఇంప్లాంట్ సర్జన్, క్లినికల్ డైరెక్టర్, హెచ్‌ఓడి, చీఫ్ కన్సల్టెంట్ – ఈఎన్టీ డాక్టర్ ఎన్. విష్ణు స్వరూప్ రెడ్డి, కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్‌లి తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి దేశం నలుమూలల నుంచి విదేశాల వైద్య అధ్యాపకులు,పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.క్వాలిటీ కేర్ ఇండియా లిమిటెడ్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ ఖన్నా మాట్లాడుతూ, "భారతదేశానికి ప్రపంచ స్థాయి పరిజ్ఞానం, కొత్త ఆవిష్కరణలు తీసుకురావాలనే కేర్ హాస్పిటల్స్ లక్ష్యానికి ఈ సమావేశం స్పష్టమైన ఉదాహరణ. ప్రముఖ అంతర్జాతీయ సర్జన్లు, మన వైద్యులు కలిసి పనిచేయడం ద్వారా వైద్య రంగంలో అనుభవం, పరిజ్ఞానం పెరుగుతుంది. దీంతో దేశ ఆరోగ్య సేవలు మరింత బలపడతాయి.చివరికి రోగులకు మెరుగైన చికిత్స అంది, మంచి ఫలితాలు సాధ్యమవుతాయని వివరించారు. ఆ సమ్మిట్ మొదటి రోజున ప్రపంచప్రఖ్యాత నిపుణుల ప్రత్యక్ష శస్త్రచికిత్స ప్రదర్శనలు జరిగాయి. దక్షిణ కొరియాకు చెందిన ప్రొఫెసర్ యోంగ్ జు జాంగ్, తైవాన్‌కి చెందిన డాక్టర్ చువాన్–హ్సియాంగ్ కావో, యుకే నుండి డాక్టర్ ఉల్లాస్ రాఘవన్, సింగపూర్‌కి చెందిన డాక్టర్ సందీప్ ఉప్పల్, నేపాల్‌కి చెందిన ప్రొఫెసర్ నార్ మాయా థాపా వంటి ప్రముఖులు కీలక ఉపన్యాసాలు ఇచ్చారు. రైనోప్లాస్టీ, పునర్నిర్మాణ శస్త్రచికిత్స,సౌందర్య ఆవిష్కరణలలో కొత్త అభివృద్ధులపై ఇంటరాక్టివ్ ప్యానెల్ చర్చలు కూడా జరిగాయి. ఈ సెషన్‌లు ప్రతినిధులకు ఫేషియల్ ప్లాస్టిక్ సర్జరీలో తాజా అంతర్జాతీయ పద్ధతులపై అరుదైన అనుభవాన్ని అందించాయి. ఈ సందర్భంగా కేర్ హాస్పిటల్స్ ఫేషియల్ ప్లాస్టిక్, కోక్లియర్ ఇంప్లాంట్ సర్జన్,క్లినికల్ డైరెక్టర్, హెచ్‌ఓడి, చీఫ్ కన్సల్టెంట్ ఈఎన్టీ, ఆర్గనైజింగ్ చైర్మన్ డాక్టర్ ఎన్. విష్ణు స్వరూప్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ సమావేశం మొదటి రోజే సహకారం, పరిజ్ఞానం ఆపంచుకోవడం ఎంత శక్తివంతమో తెలియజేస్తుంది. ఈ ప్రత్యక్ష శస్త్రచికిత్స ప్రదర్శనలతో కూడిన నైపుణ్య మార్పిడి, భారతదేశ సర్జన్లు క్లినికల్ ఎక్సలెన్స్‌కి కొత్త గరిష్ఠాలను చేరేలా ప్రేరేపించే ప్రత్యేక వేదికగా ఈ శిఖరాగ్ర సమావేశాన్ని నిలబెడుతోంది" అన్నారు.కేర్ హాస్పిటల్స్ జోనల్ చీఫ్ ఒరేటింగ్ ఆఫీసర్ బిజు నాయర్ మాట్లాడుతూ, "హైదరాబాద్‌లో ఈ ముఖ్యమైన విద్యా కార్యక్రమాన్ని నిర్వహించడం మా గర్వకారణం. అన్నారు. సెప్టెంబర్ 14న కొనసాగే ఈ సమ్మిట్‌లో మరిన్ని లైవ్ సర్జరీ డెమోలు, ఉన్నత స్థాయి విద్యా సెషన్‌లు జరుగనున్నాయి. దేశంలోని ముఖ ప్లాస్టిక్ సర్జన్లకు ఇది అత్యంత ముఖ్యమైన సమావేశంగా తన స్థానం మరింత బలపరుచుకుంటోంది.

# సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ కె. నరసింహను సత్కరించిన రిథేష్ జాగిర్దార్



అబిడ్స్‌జోన్ ఇన్‌ఛార్జ్,మేజర్‌న్యూస్ః ఇటీవల గణేష్ నిమజ్జనం ప్రశాంతంగా ముగిసినందుకుగాను హిందీ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి రిథేష్ జాగిర్దార్ మర్యాద పూర్వకంగా ఆదివారం సుల్తాన్‌బజార్ ఇన్‌స్పెక్టర్ కె. నరసింహనుకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, గోమాత జ్ఞాపికను అందజేసి,అభినందించారు. గణేష్ నిమజ్జనం శోభయాత్ర ఊరేగింపు ప్రశాంత వాతావరణంలో ముగియడంలో ఎంతో శ్రమించి, భక్తులకు తగిన ఏర్పాట్లు చేపట్టిన పోలీసు,బల్దియా,జలమండలి,ఆర్.అండ్ బి.,విద్యుత్,రెవెన్యూ శాఖల అధికారులకుకూడా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు.

# వనస్థలిపురంలోని ఓషది క్లినిక్‌ను సందర్శించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ డాక్టర్ మనోరంజన్‌సాహు



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని ఓషది క్లినిక్‌ను ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ ఆయుర్వేద ఫౌండర్ డైరెక్టర్ పద్మ శ్రీ అవార్డు గ్రహీత ప్రొఫెసర్ డాక్టర్ మనోరంజన్ సాహు సందర్శించారు. ఈ సందర్భంగా వారు క్లినిక్‌లో జరుగుతన్న ఓషది హెల్త్ సర్వీసెస్‌ను పరిశీలించారు. క్లినిక్‌లో సూపర్ హీల్ పరియం, ఐఐటి బెనారస్ హిందూ యూనివర్శిటీ సహకారంతో మర్నియన్ హెల్త్ సైన్స్ అభివృద్ధి చేసిన ప్రత్యేకమైన, వినూత్నమైన, శాస్త్రీయంగా అధునాతనమైన గాయాల సంరక్షణ పరిష్కారం అందే విధానాన్ని తెలుసుకొని క్లినిక్ నిర్వాహకులను అభినందించారు. ఈ సందర్భంగా క్లినిక్ నిర్వాహకులు నాంపల్లి శ్రీకాంత్, జి. గోపాల్‌రెడ్డి, పాపిరెడ్డి, వేముల జైపాల్‌రెడ్డిలు ప్రొఫెసర్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ సెప్సిస్ డే సందర్భంగా దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జిపై అవగాహన నడక

## ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో నిర్వహణ,

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ప్రపంచ సెప్సిస్ డే సందర్భంగా ఇండియన్ సొసైటీ ఆఫ్ క్రిటికల్ కేర్ మెడిసిన్ హైదరాబాద్ చాప్టర్ ఆధ్వర్యంలో, నగరంలోని దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జిపై ఒక అవగాహన నడక నిర్వహించారు. ఇందులో వైద్యులు, నర్సులు, వైద్యవిద్యార్థులు, వైద్యరంగంలో పనిచేసేవారు, ప్రజలు అందరూ పాల్గొని,ప్రపంచంలో చాలామంది పెద్దగా పట్టించుకోని సెప్సిస్ గురించి అవగాహన పెంచే ప్రయత్నం చేశారు. సెప్సిస్‌ను ఆపండి – ప్రాణాలు కాపాడండి" అనే అంతర్జాతీయ థీమ్‌తో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమం ద్వారా దాని లక్షణాలు, ముప్పు కారకాలు, త్వరగా గుర్తించి చికిత్స చేయించాల్సిన అవసరం తదితరాల గురించి చెప్పారు. సెప్సిస్ వల్ల ప్రతియేటా ప్రపంచ వ్యాప్తంగా కొన్నికోట్ల ప్రాణాలు పోతున్నాయి. ఈ సందర్భంగా ఐఎస్‌సీసీఎం హైసదరాబాద్ చాప్టర్ ప్రతినిధులు డాక్టర్ మణిమాలరావు, డాక్టర్ శ్యాం సుందర్, డాక్టర్ చందన, డాక్టర్ వెంకటరమణ, డాక్టర్ భవానీప్రసాద్, డాక్టర్ శ్వేత మాట్లాడుతూ, "సెప్సిస్ ఎవరికైనా, ఏ వయసువారికైనా రావచ్చు, అది వేగంగా విస్తరిస్తుంది. సరైన అవగాహన, సమయానికి చికిత్స చేయడం ద్వారా ప్రాణాలు కాపాడొచ్చు. అవగాహన లేకపోవడం వల్ల ఏ ఒక్కప్రాణమూ పోకూడదన్నదే మా లక్ష్యం. ప్రజలకు అవగాహనే సెప్సిస్‌పై అతిపెద్ద ఆయుధం. ఇలాంటి నడక కార్యక్రమాల ద్వారా ప్రాణాలు కాపాడే చర్చలు మొదలవుతాయి" అని పేర్కొన్నారు. నడక ప్రధానాంశాలు: దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి వద్ద సూర్యోదయంతోనే నడక మొదలైంది. 200 మందికి పైగా ఉత్సాహంగా పాల్గొన్నారు. వీరిలో క్రిటికల్ కేర్ నిపుణులు, ఇంకా అనేకమంది ఉన్నారు. "సెప్సిస్‌ను త్వరగా గుర్తించండి", "త్వరగా స్పందించండి, ప్రాణాలు కాపాడండి","సెప్సిస్ అనేది వైద్యపరమైన అత్యవసర పరిస్థితి" అనే సందేశాలున్న ప్లకార్డులు పట్టుకున్నారు. సెప్సిస్ గురించి అందరికీ తెలిసేలా 5 కీలకమైన వాస్తవాలు, 5 నిరోధక చర్యలు, 15 క్రిటికల్ విషయాలతో కూడిన సమాచార బ్రోచర్లను తెలుగు, ఇంగ్లిషులో పంచిపెట్టారు. ఈ నడక ఎందుకు ముఖ్యం: శరీరంలో ఏదైనా ఇన్ఫెక్షన్ వచ్చినప్పుడు దానిపై మన రోగనిరోధక శక్తి అతిగా స్పందిస్తే వచ్చే ప్రాణాంతక పరిస్థితే సెప్సిస్. సమయానికి చికిత్స చేయకపోతే దీనివల్ల పలు అవయవాల వైఫల్యం నుంచి మరణం వరకు సంభవించొచ్చు. అయినా, చాలాసార్లు దాన్ని గుర్తించడంలో ఆలస్యమవుతుంది. **సెప్సిస్ గురించి అందరూ తెలుసుకోవాల్సిన 5 వాస్తవాలు** 1.అది ప్రాణాంతకం, కీలక అవయవాలపై ప్రభావం చూపుతుంది. 2.న్యుమోనియా, యూటీఐ లాంటి సాధారణ ఇన్ఫెక్షన్లతో మొదలవుతుంది. 3.ఒక్కోగంట ఆలస్యం చేసేకొద్దీ మరణానికి దగ్గరగా తీసుకెళ్తుంది. 4.ఇది ఎవరికైనా రావచ్చు – ముఖ్యంగా దుర్బలులకు అవకాశం ఎక్కువ5.త్వరగా చికిత్స చేస్తే ప్రాణాలు కాపాడొచ్చు. **ప్రతిఒక్కరూ తీసుకోగలిగే 5 చర్యలు...** లక్షణాలు తెలుసుకోండి: జ్వరం, తక్కువ శరీర ఉష్ణోగ్రత, గందరగోళం, గుండె వేగంగా కొట్టుకోవడం. కొద్దిపాటి ఇన్ఫెక్షన్లనూ అశ్రద్ధ




చేయకండి యాంటీబయాటిక్ కోర్సును పూర్తిగా వాడండి. పరిశుభ్రత పాటించి, గాయాలు శుభ్రం చేసుకోండి. ఫ్లూ, న్యుమెనియా, కొవిడ్–19 టీకాలు తీసుకోండి. నడకే కాదు.. సందేశాన్ని అందరికీ తెలియజేయడం ఐఎస్‌సీసీఎం హైదరాబాద్ చాప్టర్ ఇంకా ఏం చేస్తోందంటే..సాధారణ ప్రజలు, పాఠశాల విద్యార్థులకు సీపీఆర్ శిక్షణ ఆస్పత్రి కేంద్రంగా అవగాహన కార్యక్రమాలు సోషల్ మీడియా ప్రచారాలు క్రిటికల్ కేర్ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాలు ఈ ప్రయత్నాల ద్వారా... ప్రజలను దీని లక్షణాలు గుర్తించాలని, త్వరగా చికిత్స పొందాలని, నివారణ చర్యలను ప్రోత్సహించాలని ఐఎస్‌సీసీఎం కోరుతోంది. "సెప్సిస్‌ను నిరోధించవచ్చు, చికిత్స చేయొచ్చు – కానీ సమయానికి తీసుకొస్తేనే. అవగాహన లేకపోవడం వల్ల ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోయే పరిస్థితి లేని సమాజాన్ని మనమంతా కలిసి నిర్మిద్దాం

# వరుణుడి ఆగ్రహానికి కారణం చెరువుల కబ్జానే

## ప్రకృతి ప్రకోపానికి మానవుడు వారధి కావద్దు

హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్తకార్యదర్శి డాక్టర్ ఏ.ఎస్. శ్రీనివాస్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవరుణుడి ఆగ్రహానికి కారణం చురువుల కబ్జానే ప్రధానంగా కనిపిస్తుందని హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి డాక్టర్ ఏ.ఎస్. శ్రీనివాస్ ఆరోపించారు. ఇటీవల వరుసగా కురుస్తున్న భారీ వర్షాలకు తెలంగాణ రాష్ట్రంలోని కామారెడ్డి, మెదక్, నిజామాబాద్ జిల్లాలు అతలాకుతలం అయ్యాయి అంటే అందుకుకారణం చెరువుల కబ్జానే అనిపిస్తుందన్నారు. మానవుడి ఆక్రమణకు వరుణుడి ఆగ్రహానికి చివరకు గురి అయ్యేది మానవుడే అని మానవుడు చేసిన తప్పిదం చెరువుల కబ్జా కావడం చురువులలో ఇండ్లు నిర్మించుకోవడం అన్నారు. చెరువులు చెరువులా ఉండాలి, ఇండ్లు ఇళ్లలా ఉండాలి చెరువులో ఇల్లు కడితే నీరు ఎటు పోతుంది, అందుకే చెరువు కబ్జాలు మానుకోవాలని ఆయన ఆకాంక్షించారు. పూర్వకాలంలో పర్యావరణ పరిరక్షణకు ఒక చెరువుకు మరొక చెరువుకు అనుసంధానంగా గొలుసు కట్టు చెరువులు ఉండేవని ఇప్పుడు వాటి జాడలేదన్నారు. ఉప్పల్ ప్రాంతానికి వెళితే అనేక కాలనీలు వరద ముంపులో ఉంటాయని అక్కడ చెరువును కబ్జా చేయడమే ఇందుకు కారణం అని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత హైడ్రాను తెరమీదికి తెచ్చారని హైడ్రా కొంత వరకు ప్రజలకు మేలు చేసే అవకాశం ఉందని ఇటీవల మహేశ్వరం నియోజకవర్గం అల్మాస్‌గూడలో ఎప్పుడో ఇండ్ల స్థలాలు అవి వారికి దారి ఇవ్వకుండా ప్రస్తుత తరం వారు అడ్డగోడలు నిర్మించడంతో హైడ్రా వచ్చి అక్కడ ఇండ్లు కట్టుకున్న వారికి న్యాయం చేసిందని అదే విధంగా భాగ్యనగరంలో ఎక్కడ కూడా చెరువులు కబ్జాకు గురి అయిన అక్కడ హైడ్రా వాలాలని కబ్జా చేసిన వారు ఎంతటి స్థాయిలో ఉన్నా శిక్షార్హులని ఈ సందర్భంగా డాక్టర్ ఏ.ఎస్ శ్రీనివాస్ పేర్కొన్నారు. అందుకోసం ప్రకృతి ప్రకోపానికి మానవుడు వారది కావద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యత పాటించాలి -కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : రోడ్డు నిర్మాణం లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మౌలాలి డివిజన్ కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ అన్నారు. శనివారం ఆమె, కాలనీ వాసులతో కలిసి మారుతీనగర్ మెయిన్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మౌలాలి డివిజన్ అధ్యక్షుడు శివగౌడ్, ప్రధాన కార్య దర్శి వెంకటేష్ నేత, వాసు, మారుతీనగర్ కాలనీ సొసైటీ మెంబర్స్ శ్రీనివాస్, రుద్రరాజు, నాగరాజు, చక్రధర్, మూర్తి, సోనాలి, రవీంద ర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పానీపూరీ తిని ఆస్పత్రిపాలైన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్,

## అరక్షిత ఆహారపు అలవాట్లతో ముప్పు ఉంటుందన్న ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి వైద్యులు



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: రోడ్డుపక్కన పానీపూరీ బండి కనపడగానే నోరు ఊరుతుంది. కానీ,అందులో వాడే నీళ్ల నాణ్యత గానీ, అమ్మే వ్యక్తి పాటించే పరిశుభ్రత గానీ పట్టించుకోకుండా తినడానికి వెళ్తే ఒక్కోసారి పెనుముప్పు వాటిల్లుతుంది. నగరానికి చెందిన 22 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ విషయంలో ఇలాగే జరిగింది. పానీపూరీ తిని, తీవ్రమైన హెపటైటిస్ ఎ ఇన్ఫెక్షన్ బారిన పడిన ఆ యువకుడు నెల రోజుల పాటు ఆస్పత్రిలో చికిత్స పొందాల్సి వచ్చింది. దాంతో నెల రోజులుగా ఉద్యోగానికి దూరం కావడమే కాక, చికిత్స ఖర్చు భారం కూడా అతడి మీద పడింది. నగరంలోని ప్రధాన ఆస్పత్రులలో ఒకటైన ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి వైద్యులు సకాలంలో చికిత్స చేసి అతడి ప్రాణాలు కాపాడారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఆస్పత్రికి చెందిన కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్. కలువల హర్ష తేజ తెలిపారు. కళ్లు, చర్మం పసుపుపచ్చగా అయిపోవడం (కామెర్లు),కడుపులో ఇబ్బంది, వికారం,వాంతులు,నీరసం,మూత్రం బాగా ముదురు రంగులో ఉండడం లాంటి సమస్యలతో ఆ యువకుడు ఆస్పత్రికి వచ్చాడు.ఏం జరిగిందని లోతుగా ప్రశ్నిస్తే, తాను రెండు వారాల క్రితం రోడ్డు పక్కన పానీపూరీ తిని,అక్కడ డబ్బాలో మంచినీళ్లు తాగానని చెప్పాడు. రక్తపరీక్షలు చేయడా హెపటైటిస్ ఎ తీవ్రంగా ఉందని, దాంతో పాటే కాలేయంలోని ఎంజైమ్‌లు పెరిగాయని, యాంటీ-హెచ్ఏవీ ఐజీఎం యాంటీబాడీలు పాజిటివ్ అని తేలింది.చాలామంది యువతలో హెపటైటిట్ ఎ దానంతట అదే తగ్గిపోతుంది. కానీ, నిర్లక్ష్యం చేస్తే అది చాలా ఇబ్బంది, సమస్యలు తెస్తుంది. వీధుల్లో అపరిశుభ్రంగా ఉండే ఆహారం తీసుకోవడం వల్ల ఎంత తీవ్రమైన కాలేయ ఇన్ఫెక్షన్లు వస్తాయో ఈ కేసు వల్ల తెలుస్తుంది. ఆ యువకుడికి ముందుగా హైడ్రేషన్ ఇచ్చి, కాలేయాన్ని కాపాడే మందులు, ఇతర చికిత్సలతో 2-3 వారాలు పూర్తిగా విశ్రాంతి ఇచ్చాం. ఎప్పటి కప్పుడు పరీక్షలు చేశాం.కాలేయం క్రమంగా మెరుగుపడింది. నాలుగు వారాలకు అతడు పూర్తిగా కోలుకున్నాడు. ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కౌన్సెలింగ్ ఇచ్చి, భవిష్యత్తులో రక్షణ కోసం హెపటైటిస్ ఎ టీకా తీసుకోవాలని సూచించాం" అని తెలిపారు.

ఈ కేసు నుంచి అనేక గుణపాఠాలు నేర్చుకోవాలని ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి వైద్యులు తెలిపారు. రోడ్డు పక్కన అమ్మే పానీపూరీ, చట్నీలు, పళ్ల ముక్కలు, సరిగా ఉడకని నూడుల్స్ లాంటి వాటి వల్ల హెపటైటిస్ ఎ, ఈ లు వచ్చే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా కలుషిత నీటివల్ల ఇవి వస్తాయి. నగరాలు, పట్టణాల్లో తగినంత పారిశు ధ్యం లేనిచోట ఉండే ఆహార, పానీయాల ద్వారానే హెపటైటిస్ ఎ, ఈ వస్తాయి. చేతులు సరిగా శుభ్రం చేసుకోవడం,వీధుల్లో అపరిశుభ్ర ఆహారం తీసుకోకపోవడం, కాచి చల్లార్చిన, లేదా ఫిల్టర్ చేసిన నీళ్లే తాగడం ద్వారా ఇన్ఫెక్షన్లను నివారించవచ్చు. ఈ సమస్యల గురించి ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి సీఈఓ డాక్టర్ హరికుమార్ రెడ్డి



మాట్లాడుతూ,"హెపటైటిస్ ఎ నిరోధ టీకా భారతదేశంలో అందుబాటులో ఉంది. ముఖ్యంగా వ్యాధుల ముప్పు ఉండే ప్రాంతాల్లో ఎప్పటి కప్పుడు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి. మన దేశంలో నివారించగల ప్రధానమైన ప్రజారోగ్య సమస్యల్లో హెపటైటిస్ ఎ,ఈ ఉన్నాయి .పరిశుభ్రత పాటించడం, సురక్షిత మైన ఆహారం, టీకాలు అందరికీ అందించడం ద్వారా ఇలాంటి ఇన్ఫెక్షన్ల భారం తగ్గుతుంది. అపరిశుభ్రమైన ఆహారం వల్ల ఆర్థికపరిస్థితులు దెబ్బతింటాయి. బాధితులు కొన్ని వారాల పాటు ఉద్యోగాలు, ఉపాధి పనులు చేసుకోలేకపోవడం, దానికితోడు చికిత్స ఖర్చులు వారిని ఇబ్బంది పెడతాయని తెలిపారు. మనం ఏం తింటున్నాం, ఏం తాగుతున్నాం అనే రోజువారీ పనుల్లో జాగ్రత్తలు పాటిస్తే మన కాలేయం భద్రంగా ఉంటుందని, పాటించకపోతే ముప్పులో పడుతుందని వైద్యులు చెబుతున్నారు. తగిన అవగాహన,నిరోధక టీకాలు అందించడం ద్వారా ఇలాంటి నిరోధించగల వ్యాధుల నుంచి సమాజాన్ని రక్షించవచ్చు.

# పీఎంజే జ్యువెల్స్ బ్రైడల్ జ్యువెల్లరీ ఎగ్జిబిషన్ ప్రారంభం



అమీర్ పేట,మేజర్ న్యూస్: పీఎంజే జ్యువెల్స్ ప్రపంచంలోనే అతిపెద్ద బ్రైడల్, హాఫ్-సారీ జ్యువెల్లరీ ఎగ్జిబిషన్‌ను సెప్టెంబర్ 13 నుంచి 15 వరకు హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణలో నిర్వహిస్తోంది.1964లో స్థాపించబడిన ఈ సంస్థ ప్రదర్శనలో 20,000 కంటే ఎక్కువ డిజైన్లను ప్రవేశపెట్టింది. ఇందులో సంప్రదాయ పోల్కి, టెంపుల్ జ్యువెల్లరీ, ఆధునిక డైమండ్, రత్నాల (జెమ్‌స్టోన్స్) ఆభరణాలతో పాటు జాదువా, కుందన్ సెట్లు ఉన్నాయి.పెళ్ళిళ్ళు, నిశ్చితార్థాలు, హాఫ్-సారీ వేడుకలు,ఇతర కుటుంబ కార్యక్రమాల కోసం రూపొందించిన ఈ ఆభరణాలు ప్రత్యేకంగా ఆకట్టుకుంటున్నాయి.ఈ ఎగ్జిబిషన్‌ను పీఎంజే జ్యువెల్స్ చైర్మన్ కుశాల్ కంకారియా, మేనేజింగ్ డైరెక్టర్ దినేష్ కంకారియా ప్రారంభించారు.ఈ ప్రదర్శన ద్వారా కస్టమర్లు వర్చువల్ కన్సల్టేషన్, పాత బంగారాన్ని మార్చుకోవడం,ఆభరణాలను రీడిజైనింగ్ చేయించుకోవడం వంటి సేవలను కూడా పొందవచ్చని వారు తెలిపారు.పీఎంజే జ్యువెల్స్ విశ్వసనీయమైన ఆభరణాల వ్యాపారిగా తమ స్థానాన్ని మరింత పదిలం చేసుకునే దిశగా ఈ కార్యక్రమం తోడ్పడుతుందని వారు ధీమా వ్యక్తం చేశారు.

# చిత్రకళలను నేటితరం యువత భావితరాలకు అందించాలి



సోమాజిగూడ/మేజర్ న్యూస్: చిత్రకళలను నేటితరం యువత భావితరాలకు అందించాలని, మన సంస్కృతిలో భాగమైన చిత్రకళలను ప్రోత్సహించాలని డాక్టర్ బాబురావు బడోని, ఆశారాణి బడోని అన్నారు. శనివారం కొండాపూర్ లో %ంఅఎంబఎ% ఆర్ట్స్, ఆర్ట్ క్రాఫ్ట్ గలేరియా, ఎస్పీఎస్ఏడీ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఆర్ట్ ఎగ్జిబిషన్ ను డాక్టర్ బాబురావు బడోని, ఆశ రాణి బడోని ప్రారంభించారు.. రాష్ట్ర, జాతీయ స్థాయిలోని చిత్రకారులు తమ చిత్రాలను ప్రదర్శించారు. చిత్రకారులు తమ చిత్రకళా విశేషాలను ఆహుతులను వివరించారు. ఇలాంటి ఎగ్జిబిషన్స్ మరిన్ని రావాలని, చిత్రకారులను ప్రోత్సహిస్తున్న సిమ్‌సమ్ ఆర్ట్స్ ఆకమడిక్ డైరెక్టర్ సునీష. నిర్వాహకులు గిన్నీస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధించిన డాక్టర్ సీహెచ్ సింధూర, డాక్టర్ సీహెచ్ సుమ ధురలను అభినందించారు. చిత్రకారులను సర్టిఫికెట్లు, మొమెంటోలతో ఘనంగా సత్కరించారు. ఈ నెల 15 వరకు ఉదయం 10 నుండి రాత్రి 8 వరకు ఎగ్జిబిషన్ వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

## హయత్ నగర్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్



హయత్ నగర్, మేజర్ న్యూస్: రాజయ్య రాజమార్గంగా కేసులను పరిష్క రించేందుకు హయత్ నగర్ కోర్టులో శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 5731 కేసులను పరిష్క రించారు. కార్యక్రమంలో 14వ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సల్మా ఫాతిమా, ఏడవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఫర్హీన్ బేగం, స్పెషల్ కోర్టు మేజిస్ట్రేట్ లక్ష్మణరావు, ఏపీపీ లావణ్య కుమార్, ఏసిపి కాశిరెడ్డి, వనస్థలిపురం సీఐ మహేష్ గౌడ్, హయత్ నగర్ సీఐ నాగరాజు గౌడ్, అబ్దుల్లాపూర్మెట్ సీఐ అశోక్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ బండి నరేష్, లోక్ అదాలత్ బెంచ్ నెంబర్లు సాంబశివుడు నాగిరెడ్డి, మాధురి, శంకరయ్య, బాల్ రెడ్డి, కోర్టు సూపర్డెంట్ ఖాజా నిజాముద్దీన్, సీనియర్ అసిస్టెంట్ లక్ష్మి నరసింహారెడ్డి, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## స్పాట్ అడ్మిషన్స్‌కు ఆహ్వానం



హయత్ నగర్, మేజర్ న్యూస్: హయత్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ లో 2025-26 విద్యా సంవత్సరానికి డిగ్రీ కోర్సులో అడ్మిషన్స్ పొందాలని కోరుకునే విద్యార్థినీ విద్యార్థులు ఈ నెల 15, 16 తేదీలలో నిర్వహించే స్పాట్ అడ్మిషన్స్ లకు ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో హాజరు కావలసిందిగా ప్రిన్సిపల్ సురేష్ బాబు తెలిపారు. గ్రూప్ ల వారీగా ఖాళీల వివరాలు ఇలా ఉన్నాయి. బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్లో 21 సీట్లు, బీఎస్సీ ఫిజికల్ సైన్సెస్ 45 సీట్లు, బీఎస్సీ లైఫ్ సైన్స్ లో 31 సీట్లు, బిఎ తెలుగు మీడియంలో 40 సీట్లు, బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ లో 39 సీట్లు, మొత్తం కళాశాలలో అన్ని డిగ్రీ కోర్సులలో 176 సీట్లు ఖాళీగా ఉన్నాయని వివరించారు.

## స్కూల్‌లో రోబోటిక్స్ వర్క్ షాప్



హయత్ నగర్, మేజర్ న్యూస్ః బాగ్ హయత్ నగర్ మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని రాజరాజేశ్వరీ కాలనీలోని శ్రీ గాబ్రియల్ గ్రామర్ స్కూల్ శనివారం మగధ జ్ఞాన్స్ సౌజన్యంతో విద్యార్థులకు రోబోటిక్స్ వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సృజనాత్మకతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సింగారెడ్డి మురళీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీధర్, భావన, మౌనిక, సంధ్య, ఇతర టీచర్లు, మగధ జ్ఞాన్స్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### ఫెవిక్విక్ AI ప్యాక్ భారతదేశపు పిచ్చి ఆలోచనల్ని కలిపేస్తుంది




హైదరాబాద్, మేజర్‌న్యూస్ : సినిమాల్లో సీన్ మార్పుల నుంచి ఫాంటసీ క్రికెట్ టీమ్‌ల వరకుఈ రోజుల్లో భారతదేశం %ూ×%తో పండగ చేసుకుంటోంది. ఇప్పుడు ఫెవిక్విక్ కూడా అందులో చేరిందిఫెవిక్విక్ AI ప్యాక్తో. ఇది క్విక్ GPT శక్తితో నడుస్తుందిఅది వింతగా, సరదాగా రెండు వస్తువులను కలిపి అనుకోని కొత్త ఆవిష్కరణలు చేస్తుంది.బ్రేక్ అయిన వాటిని సరిచేయడంలో పేరుగాంచిన ఫెవిక్విక్, ఇప్పుడు కొత్త ప్రయాణం మొదలుపెడుతోంది.ఇది కేవలం రిపేర్‌గురించే కాదు, ఊహించని క్రియేషన్ల గురించి కూడా. క్యాంపెయిన్ ప్రారంభోత్సవం సందర్భంగా, సందీప్ టన్వాని, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, పిడిలైట్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఇలా అన్నారు:"ఫెవిక్విక్ AI క్యాంపెయిన్ యువతలో తక్షణ ప్రతిభను, ఊహాశక్తిని రగిలించడానికి మేము చేస్తున్న ప్రయత్నం. సాధారణంగా క్విక్ ఫిక్స్‌ల కోసం పేరొందిన ఫెవిక్విక్, ఇప్పుడు క్షణాల్లోనే క్రియేటివిటీకి ప్రతీకగా మారుతోంది. స్వీయవ్యక్తీకరణ, ఒరిజినాలిటీ, ఆనందంఇవన్నీ మన బ్రాండ్‌కి ప్రత్యేకమైన వినోదం, హాస్యంతో మిళితమై ఈ కొత్త సంస్కృతి సంభాషణలో భాగమవుతోంది.